




www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 25 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 3 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నేడు మద్యం దుకాణాలు బంద్



● 2లో

# గేట్లన్నీ ఓపెన్!

**బీఆర్ఎస్ నుంచి వచ్చే నేతలకు పచ్చజెండా ఊపేందుకు సిద్ధమైన సీఎం?**
**వచ్చే ఎన్నికల్లో 'కారు'పార్టీ కట్టడికి ప్రణాళిక**
**వారం, పదిరోజుల్లో పెద్ద ఎత్తున వలసలు!**
**బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న ప్రచారాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకెళ్లాలని నిర్ణయం**
**మైనారిటీలు, బీసీల ఓటర్లపై కాంగ్రెస్ గురి**
**వారిని ఆకట్టుకునేలా పటిష్ఠ కార్యాచరణ**
**కలిసికట్టుగా పనిచేసి గెలిపించండి**
**మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల నేతలతో సీఎం రేవంత్**



**హైదరాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్న బీఆర్ఎస్ ముఖ్యులకు పచ్చజెండా ఊపేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? వచ్చే వారం పది రోజుల్లో కాంగ్రెసలోకి గులాబీ నేతల వలస పెద్ద ఎత్తున జరగబోతోందా? వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 'కారు' పార్టీ కట్టడికి రంగం సిద్ధమవుతోందా?

మిగతా 2లో..

## మరో ఐదు రోజులు

# భగభగలు

**-దేశంలో తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక ఉష్ణోగ్రతల నమోదు**
**-రెండు జిల్లాల్లో 41 డిగ్రీలు, 21 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా**
**-5 రోజుల్లో 3 డిగ్రీలు పెరగొచ్చు భారత వాతావరణశాఖ హెచ్చరిక**



● 2లో

## ఏపీ, తెలంగాణ లోక్ సభ అభ్యర్థుల

# జాబితా ఇదే

**హైదరాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**

లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. తాజాగా 107 మందితో ఐదో జాబితాను విడుదల చేసింది.ఏపీలో ఆరుగురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. పొత్తులో భాగంగా 10 అసెంబ్లీ, ఆరు పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా తెలంగాణలో 17 స్థానాలకు 15 మంది అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన బీజేపీ అధిష్టానం .. తాజాగా మరో రెండు స్థానాలను ప్రకటించింది.

తెలంగాణ లోక్ సభ అభ్యర్థులు
వరంగల్ – ఆరూరి రమేష్,ఖమ్మం –తాండ్ర వినోద్ రావు
ఏపీ బీజేపీ లోక్ సభ అభ్యర్థులుగా..రాజమండ్రి– పురందేశ్వరి అనకాపల్లి– సీఎమ్.రమేశ్న్ అరకు– కొత్తపల్లి గీత

మిగతా 2లో..




# మైనారిటీల అభివృద్ధికి కృషి

## మంత్రి సీతక్క

**నిజామాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**
ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. నిజామాబాద్ పట్టణంలో జరిగిన ఇఫ్తార్ కార్యక్ర మానికి హాజరయ్యారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ముస్లింల రిజర్వేషన్స్ తొలగించడం ప్రధాని మోదీ తరం కాదని మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ముస్లింలకు అమలు చేస్తోన్న నాలుగు శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తానంటూ హైదరాబాద్ పర్యటన సందర్భంగా అమిత్ షా చెప్పారని, అది ఆయన వల్లకాదన్నారు.



# మోదుగు పూల సంబరం

## పల్లెల్లో సాంప్రదాయ రంగుల హోలీ



**హైదరాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**
శశిర రుతువుకు వీడ్కోలు పలుకుతూ సప్తవర్ణ శోభిత వసంతానికి స్వాగతం పలుకుతూ.. ఆనందోత్సవాల మధ్య జరుపుకునే హోలీ పండుగ పల్లెల్లో సంబరాలను తెచ్చిపెడుతోంది. వసంతకాలం రాకతోనే పల్లెలు, అడవులు దారి పొడుగునా మోదుగు పూల చెట్లతో స్వాగతం పలుకుతాయి. హోలీ పండగ మారుమూల గిరిజన గ్రామాల్లో మోదుగు పూల రంగులతో సాంప్రదాయపద్ధంగా జరుపుకోవాలని నేటికీ అనవాయతిగా వస్తోంది. ఆదివాసీ గిరిజనులు, బంజారా తెగ మహిళలకు , సాంప్రదాయ పల్లె జనానికి మోదుగ పూలతో విడదీయలేని అనుబంధం ఉంది. ప్రకృతికి ప్రతీకగా .. అందంతోపాటు ఆహ్లాదాన్ని పంచే మోదుగ పూలకు విశేష ప్రాధాన్యత ఉంది. మోదుగ చెట్ల బెరడును ఔషధ గుణం కలిగి ఉండడంతో వివిధ వ్యాధుల నివారణకు వాడుతుంటారు.

మిగతా 2లో..


## విదేశాలకు పంపిస్తానని

# రూ.2.71కోట్లు టోకరా..

## నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**
హైదరాబాద్ నగరానికి చెందిన యువతిని విదేశాలకు పంపిస్తానని చెప్పి రూ.2.71కోట్లు అకౌంట్ల నుంచి లూటీ చేసిన సైబర్ నేరగాడిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. నగర పరిధిలోని మధిన గూడకు చెందిన యువతికి మ్యాట్రిమోనిలో శ్రీ బాల వంశీకృష్ణ వ్యక్తి పరిచయమయ్యాడు. తాను గ్లెన్మార్క్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నానని నమ్మబలికాడు. యువతిని అమెరికా తీసుకెళ్తానని నమ్మబలికాడు. అయితే, యూఎస్ పార్ట్‌నర్ వీసా

మిగతా 2లో..



## నేడు

# తెలంగాణ బంద్

## ఏజెన్సీలో పోలీసుల గస్తీ..

**హైదరాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**
ఇవాళ తెలంగాణ బంద్‌కు మావోయిస్టులు పిలుపు నిచ్చారు. ఇటీవల గడ్చిరోలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు తెలంగాణ బంద్ కు పిలుపు నిచ్చారు. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లే బస్సులకు పోలీసు ఎస్కార్ట్ కల్పిస్తున్నారు.



# గేట్లన్నీ ఓపెన్!

అంటే.. రాజకీయ వర్గాలు ఈ ప్రశ్నలన్నింటికీ ఔననే సమాధానమే ఇస్తున్నాయి. అదే సమయంలో.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనన్న ప్రచారాన్నీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాని సీఎం రేవంత్ భావిస్తున్నట్టు సమాచారం. అభ్యర్థుల ప్రకటన తర్వాత.. బూత్ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గ స్థాయి వరకూ ఏర్పాటు చేయనున్న మూడంచెల సమన్వయ కమిటీల వ్యవస్థ ద్వారా ఈ ప్రచారాన్ని ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. లోక్‌సభ ఎన్నికల్లో మైనారిటీ, బీసీ ఓటర్లను తమవైపు తిప్పుకోవడంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ సమీకరణాలను బట్టి ఈ రెండు వర్గాలూ పూర్తిస్థాయిలో కాంగ్రెస్ వైపే మొగ్గు చూపడానికి అవకాశాలు ఎక్కువని.. కాకపోతే, వారిని పార్టీ వైపు మరింతగా ఆకర్షితులను చేయడానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. రాహుల్ కరిష్మాకు తోడు.. ఆయన నిర్వహించిన భారత్ జోడో న్యాయయాత్రలతో రాష్ట్రంలోని మైనారిటీలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులయ్యారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల వలస, లిక్కర్ కేసులో కవిత అరెస్టు తదితర పరిణామాలతో ఇప్పటికే డీలాపడిన బీఆర్ఎసను.. మరింతగా కట్టడి చేసి, లోక్‌సభ ఎన్నికల్లో కనీస పోటీ ఇవ్వలేని పరిస్థితికి తీసుకొస్తే మైనారిటీల ఓట్లు గంపగుత్తగా కాంగ్రెసకే మళ్లుతాయని సీఎం రేవంత్ భావిస్తున్నారు.

ఇందులో భాగంగానే చేరికలకు ఆయన సై అన్నట్టు సమాచారం. మైనారిటీలతోపాటు.. రాష్ట్రంలో అత్యంత ప్రభావిత వర్గమైన బీసీలనూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి పటిష్ఠ ఓటుబ్యాంకుగా మలుచుకునేందుకూ కార్యారణ చేపట్టాలని రేవంత్‌నిర్ణయించారు. ఈ క్రమంలోనే.. రాష్ట్రంలో వివిధ కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వం 17 కార్పొరేషన్లలో అత్యధికం బీసీ కులాలకు చెందివేనన్న విషయాన్ని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లోనూ అత్యధిక లబ్ధిదారులు బీసీ వర్గాలవారేననే అంశాన్ని బలంగా ప్రచారం చేయాలనే నిర్ణయానికి ఆయన వచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే అమలు చేస్తామని ఏఐసీసీ ప్రకటించిన ఐదు గ్యారెంటీలూ (పాంచ్‌న్యాయ్) అత్యధికంగా బీసీ వర్గాలకు న్యాయం చేసేవేనని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. వీటన్నింటి గురించి మూడంచెల సమన్వయ కమిటీల ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని సీఎం భావిస్తున్నారు. ఈమేరకు.. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల ముఖ్య నేతలతో ఆదివారం సమావేశమైన ఆయన.. మైనారిటీలు, బీసీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఎలా అండగా ఉంటోందీ, ఉండబోతోందనే విషయాలను సమన్వయ కమిటీల వ్యవస్థ ద్వారా ఆ వర్గాలకు చేర్చాలని దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులు, ముఖ్యనేతలంతా కలిసి కట్టుగా పనిచేసి.. జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలతో పాటు ఎమ్మెల్సీ స్థానాన్నీ గెలిపించుకోవాలని సూచించారు.

## మరో ఐదు రోజులు

# భగభగలు

**హైదరాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో రికార్డుస్థాయిలో ఎండలు మండుతున్నాయి. అత్యధికంగా నల్లగొండ జిల్లా బుగ్గబావిగూడ, నిర్మల్ జిల్లాల్లో 41 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 21 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా, మిగతా జిల్లాల్లో 39 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాబోయే ఐదు రోజులు రాష్ట్రంలో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నట్టు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. ప్రస్తుతం రికార్డవుతున్న ఉష్ణోగ్రతల కంటే రానున్న ఐదు రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్టు ఐఎండీ తెలిపింది. ఎండలపై ఇప్పటికే అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశామని చెప్పింది. హైదరాబాద్‌లోనూ వచ్చే ఐదు రోజులు ఎండల ప్రభావం తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నది. ఉదయం పూట మాత్రం పొగ మంచు పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది. ఏప్రిల్‌లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉన్నట్టు ఇటీవల 'హీట్ ట్రెండ్స్ ఫర్ హెూలీ' పేరిట ట్కక్లైమేట్ సెంట్రల్ అనే సంస్థ వెల్లడించింది.

మే ప్రారంభంలో 50 డిగ్రీలకు..

తెలుగు రాష్ట్రాల్లో ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు దంచికొడుతున్నాయి. మార్చిలోనే మాడు పగిలేరేంజ్‌లో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. గత వారం ఏర్పడిన ద్రోణి వల్ల పలు ప్రాంతాల్లో వాతావరణం చల్లబడినా, కొన్ని ప్రాంతాల్లో మాత్రం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అనంతపురంలో శనివారం దేశంలోనే అత్యధికంగా 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ నెల 27 వరకు ఎండ, వేడి, ఉక్కపోత ఇలాగే కొనసాగుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏప్రిల్



ఆఖరి వారం, మే నెల ప్రారంభంలో ఉష్ణోగ్రత 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొన్నారు.

# తాడ్వాయి అడవుల్లో కార్చిచ్చు

**ఐదు రోజులుగా అదుపులోకి రాని మంటలు**

**విలవిల్లాడుతున్న వన్యప్రాణులు**

**ఫైర్ లైన్లు ఏర్పాటు చేసినా ఫలితం అంతంతమాత్రమే**

ములుగు, మార్చి 24: ములుగు జిల్లా ఏటూరునాగారం అభయారణ్యంలో కార్చిచ్చు రగులుకుంది. ఐదు రోజులుగా అడవిని మంటలు దహించి వేస్తున్నాయి. తాడ్వాయి, పస్రా, లింగాల, మేడారం, ఏటూరునాగారం, షాపల్లి, పెద్దవెంకటాపూర్‌తో పాటు పలు ప్రాంతాల్లోని అడవుల్లో వ్యాపించిన మంటలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. వేసవి కావడం, మంటలు వ్యాపించడంతో అటవీ జంతువులు విలవిల్లాడుతున్నాయి. అగ్నికీలలకు విలువైన వృక్ష సంపద మంటల్లో కాలిపోతోంది. అడవుల్లో సంచరించే అరుదైన అడవిదున్నలు, అడవిపందులు, జింకలు, దుప్పులు తదితర వన్యప్రాణుల ఉనికికి ప్రమాదం ఏర్పడింది. ఈ పరిస్థితికి మానవ తప్పిదమే కారణంగా తెలుస్తోంది. ప్రతి ఏటా వేసవిలో అడవుల్లో మంటలు వ్యాపిస్తుండగా నివారణ కోసం గతంలో అటవీ అధికారులు ఫైర్‌లైన్లు ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోయింది. తునికాకు సీజన్ మొదలువుతుండగా కొమ్మ కొట్టాల్సి ఉంది. దీనికి ప్రత్యామ్నాయంగా తునికాకు కాంట్రాక్టర్లు... ఉద్దేశపూర్వకంగానే అడవికి నిప్పు పెట్టినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. మంటలను ఆర్పేందుకు అటవీశాఖ అధికారులు, సిబ్బంది త్రీవంగా శ్రమిస్తున్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో గొత్తికోయ, ఆదివాసీ పల్లెలు ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# నర్సింగ్ విద్యార్థులకు నీట్ గండం!

**ఇంటర్ అర్హతతో భర్తీ కాని సీట్లలో మేనేజ్‌మెంట్ కోటాలో వెయ్యి మందికిపైగా అడ్మిషన్**

**వీరికి నీట్ ర్యాంక్ లేదని గుర్తించేందుకు నిరాకరిస్తున్న కాళోజీ హెల్త్ వర్సిటీ**

**గందరగోళంలో వెయ్యి మంది భవితవ్యం**

వరంగల్: కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ అమలు చేస్తున్న నిబంధనలతో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగా మారుతోంది. బీఎస్సీ నర్సింగ్‌లో చేరేందుకు కన్వీనర్ కోటాలో ఎంసెట్ ర్యాంకు, మేనేజ్‌మెంట్ కోటాలో నీట్ ర్యాంక్‌ను అర్హతగా నిర్ణయించి అడ్మిషన్లు చేపట్టారు. దీంతో నర్సింగ్ విద్యకు అనేక మంది దూరమయ్యారు. అయితే కన్వీనర్ కోటాలో మిగిలిన వెయ్యికిపైగా అన్‌ఫిల్డ్ సీట్లలో ఇంటర్ అర్హతతో కొందరు విద్యార్థులు ప్రైవేట్ నర్సింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు పొందారు. మేనేజ్‌మెంట్ కోటాలో చేరిన వీరికి నీట్ ర్యాంకు లేనందున తాము గుర్తించలేమంటూ హెల్త్‌వ ర్సిటీ అధికారులు తిరకాసు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభ త్వం బీఎస్సీ నర్సింగ్‌లో అడ్మిషన్లకు ఎంసెట్, నీట్ ర్యాంకులు అవసరంలేదని ఈ మధ్య ఆదేశాలు జారీ చేసింది. వీటిని బేఖాతరు చేస్తూ మిగిలిన (అన్‌ఫిల్డ్) సీట్లలో చేరిన విద్యార్థులకు గుర్తింపు ఇవ్వకుండా హెల్త్‌వర్సిటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. అంతేగాక మే 15, 17 తేదీల్లో ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తాజాగా నోటిఫికేషన్ విడుదలచేయడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తమకు న్యాయం చేయాలని అన్‌ఫీల్డ్ సీట్లలో చేరిన విద్యార్థులు కోరుతున్నారు.

ఏం జరిగిందంటే..

నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ విద్యపై కాళోజీ హెల్త్ యూనివర్సిటీ నిబంధనలు విద్యార్థులకు శాపంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా 112 బీఎస్సీ నర్సింగ్ కాలేజీలు (21 ప్రభుత్వ, 91 ప్రైవేట్) ఉండగా.. వీటిలో 6,720 సీట్లున్నాయి. ప్రైవేట్ నర్సింగ్ కాలేజీల్లో 60% కన్వీనర్ కోటా కింద సీట్లు భర్తీ చేస్తారు. గతంలో ఇంటర్ మార్కుల ఆధారంగా బీఎస్సీ నర్సింగ్‌లో ప్రవేశాలిచ్చేవారు. అయితే 2023-24 నుంచి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్) నిర్వహించి.. ర్యాంకుల ఆధారంగా అడ్మిషన్లు ఇవ్వాలని ఇండియన్ నర్సింగ్ కౌన్సి ల్ (ఐఎన్‌సీ) హెల్త్‌వర్సిటీలకు సూచించింది. అయితే ఈ సెట్ నిర్వహించకుండా నీట్ లేదా ఎంసెట్‌లో ర్యాంకుల ఆధారంగా బీఎస్సీ నర్సింగ్‌లో ప్రవేశాలు కల్పించాలని కాళోజీ వర్సిటీ నిర్ణయించింది. అలాగే కన్వీనర్ కోటాలో సీట్లు పొందే విద్యార్థులకు వర్సిటీ అధికారులు కొత్త నిబంధనలు తెచ్చారు. తొలుత ఎంసెట్‌లో 63వేల ర్యాంకు కటాఫగా నిర్ణయించడంతో చాలామంది విద్యార్థులు కన్వీనర్ కోటాలో అడ్మిషన్లు పొందలేకపోయారు. ఈ నిబంధన ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేదని, కేవలం కాళోజీ వర్సిటీ అధికారులు ఈ నిబంధన తెచ్చారంటూ విద్యార్థుల ఆందోళన వ్యక్తం చేయడంతో.. అడ్మిషన్లలో ఎంసెట్ లేదా నీట్‌లో ఏదో ఒకదాన్ని పరిగణనలోకి తీసుకోవాలని లేదా ప్రత్యేకంగా ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించాలని ఐఎన్‌సీ.. యూనివర్సిటీ అధికారులకు లేఖ రా సింది.

ఈ లేఖను పరిగణనలోకి తీసుకోకుండా కన్వీనర్ కోటాలో ఎంసెట్ ర్యాంకు (63వేల కటా ఫ్‌తో), మేనేజ్‌మెంట్ కోటాలో నీట్ ర్యాంకును పరిగణనలోకి తీసుకుని అడ్మిషన్లు చేపట్టారు. వర్సిటీ అధికారుల నిర్ణయంతో చాలా మంది విద్యార్థులు బీఎస్సీ నర్సింగ్‌లో 2023-24లో అడ్మిషన్లకు దూరమయ్యారు. గత ఏడాది అక్టోబరు 1 నుంచి 4వ తేదీ వరకు తొలి విడ త, అక్టోబరు 14నుంచి 17వరకు రెండో విడత వెబ్ కౌ న్సెలింగ్ నిర్వహించారు. అయినా పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడంతో చివరకు ఎంసెట్‌లో 63వేల కటాఫ్ ర్యాంకును ఎత్తివేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. అయి నా అడ్మిషన్లు పూర్తికాకపోవటంతో మిగిలిన సీట్ల (అన్‌ఫిల్డ్ /ఓవర్ లిస్టు)ను మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు. ఇంటర్ మెరిట్ అధారంగా ప్రైవేట్ నర్సింగ్ కాలేజీల్లో అన్‌ఫిల్డ్ సీట్లలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. ఇలా వెయ్యి మందికి పైగా విద్యార్థులు డిసెంబరులోనే అడ్మిషన్లు పొంది తరగతులకు హాజరవుతున్నారు. వీరి జాబితాను ఆయా కాలేజీలు కాళోజీ వర్సిటీకి ఫిబ్రవరి 3న పంపగా.. నీట్ ర్యాంకు అధారంగా అన్‌ఫిల్డ్ సీట్లను భర్తీ చేయలేదని వర్సిటీ అధికారులు కొర్రీలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని బాధిత విద్యార్థులు కోరుతున్నారు



## ఏపీ, తెలంగాణ లోక్ సభ అభ్యర్థుల

# జాబితా ఇదే

రాజంపేట- కిరణ్ కుమార్ రెడ్డి తిరుపతి- వరప్రసాద్ (మాజీ ఎంపీ)నరసాపురం- శ్రీనివాస వర్మ ( ఏపి బిజేపి రాష్ట్ర కార్యదర్శి)ఎపి బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులుగా దాదాపు వీరే.

ఎచ్చెర్ల నడికుదిటి ఈశ్వర్ రావువిజయవాడ వెస్ట్ – సుజనా చౌదరిబద్వేలు – పనతల సురేష్ఆదోని – పార్దసారధిపాడేరు – ఉమా మహేశ్వరరావుధర్మవరం – వరదాపురం సూరి లేదా సత్యకుమార్జమ్మలమడుగు – ఆదినారాయణ రెడ్డి

కైకలూరు – కామినేని శ్రీనివాస్ లేదా తపనా చౌదరివైజాగ్ నార్త్ – విష్ణుకుమార్ రాజు

# మోదుగు పూల సంబరం

వేసవి పండుగ సీజన్లలో పల్లెల్లో మోదుగ ఆకులతోనే విస్తార్లు చేసుకొని విందులు ఆరగిస్తారు.

ఇక మోదుగ పూలు పల్లెల్లో హెూలీ పండుగ కు సాంప్రదాయపద్ధంగా విరివిగా వినియోగించు కోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆధునికత సంతరించుకున్న పట్టణాల్లో విషపూరిత రసాయనాలు తో చర్మ వ్యాధులు కొని తెచ్చే రంగులు వాడుతుంటే%ా% మారుమూల పల్లెల్లో మాత్రం ఔషధ గుణాలు కలిగిన సాంప్రదాయ పూలతో రంగులు తయారు చేసుకోవడం నేటికీ కనిపిస్తోంది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఉట్నూర్ నార్నూర్ ,కెరమెరి, దండేపల్లి ,నేరడిగొండ, బేల మండలాల్లో ఆదివాసి గిరిజనులే కాకుండా సాధారణ ప్రజలు కూడా ఇప్పటికీ సాంప్రదాయ మోదుగ పూలు రంగులను వాడుతుంటారు. రంగులు తయారు చేయడం ఇలా..

ప్రతి ఊళ్లో మోదుగ చెట్లు విరివిగా లభిస్తాయి. మోదుగు పూలు , ఎర్రని గుత్తులు ప్రతి ఒక్కరిని కనువిందు చేస్తాయి. తరతరాలుగా వస్తున్న ఆచారాల మేరకు సాంప్రదాయబద్ధంగా మోదుగ పూలతో తయారయ్యే రంగులు చల్లుకుంటారు. ముందుగా తెచ్చిన మోదుగ పూలను ఆరబెట్టి, పాత్రలో నీళ్లు పోసి బాగా ఉడికించాలి. గంటసేపు ఉడికించిన తర్వాతే నారింజ రంగు కాస్త కాషాయవర్ణంగా మారిపోతుంది. ఈ రంగును పిల్లలు, పెద్దలు సహజ సిద్ధంగా చల్లుకొని సంబరాలు జరుపుకోవడం నేటికి పల్లెల్లో కనిపిస్తోంది.

## నేడు మద్యం దుకాణాలు బంద్

**హైదరాబాద్, మార్చి 24 (అక్షరం న్యూస్):**

మందుబాబులకు పోలీసులు చేదువార్త చెప్పారు. రేపు (సోమవారం) వైన్ షాప్‌లు తెరుచుకోవు. హెూలీ పండుగ సందర్భంగా బార్ అండ్ రెస్టారెంట్‌లు, కల్లు దుకాణాలు బంద్ పెట్టాలని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్, సైబరాబాద్‌తోపాటు రాచకొండ కమిషనరేట్ పరిధిలో మద్యం అమ్మకాలు జరగకుండా వైన్స్ షాపులను మూసి ఉంచాలని పోలీసులు సూచించారు.

అయితే స్టార్ హెూటల్స్, రిజిస్టర్డ్ క్లబ్బులను మాత్రం ఈ ఆదేశాల నుంచి మినహాయించారు. ఈ మేరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్ల నుంచి ఆదేశాలు విడుదలయ్యాయి. ఈ నెల 25న ఉదయం 6 గంటల నుంచి 26న ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లు మూతపడనున్నాయి. హెూలీ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

హెూలీ ఆనందంగా, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా జరుపుకోవాలని సూచించారు. రోడ్లపై ఇష్టారీతిన వేడుకలు జరుపుకుంటూ వచ్చిపోయే వారికి ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లపై వెళ్లే వారిపై, వాహనదారులపై రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. అదేవిధంగా రోడ్లపైకి గుంపులుగా రావద్దని సూచించారు.

## విదేశాలకు పంపిస్తానని

# రూ.2.71కోట్లు టోకరా..

కోసం సిబిల్ స్కోర్ 850 ఉండాలని చెప్పాడు.

సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని అమెరికా వెళ్లేందుకు సిబిల్ స్కోర్ పెంచి.. కంపెని నుంచి రుణాలు ఇప్పిస్తానని నమ్మించాడు. ఆమెకు సంబంధించిన బ్యాంకు ఖాతాల వివరాలు అన్నీ తెలుసుకున్నాడు. విడతల వారీగా రూ.2.71కోట్లు కాజేశాడు. అయితే, తాను మోసపోయాయని భావించిన బాధితురాలు ఈ నెల 16న పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి.. నిందితుడు వంశీకృష్ణను అరెస్టు చేశారు. అతడి నుంచి ఆరు పాస్‌బుక్‌లు, పది డెబిట్‌కార్డులు, మూడు సెల్‌ఫోన్లు, నాలుగు సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. –

మావోయిస్టులు బంద్ కు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేకచోట్ల పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు పహరా కాస్తున్నారు. గాలింపు చర్యలు చేపట్టారు. మావోయిస్టులు బంద్ పిలుపునిచ్చిన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేశారు. పోలీసు బందోబస్తు తీవ్రతరం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో చోరీ.. 12 తులాల బంగారం చోరీ

మక్తల్, : నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని న్యూ రాఘవేంద్ర కాలనీలో విద్యుత్ శాఖలో పని చేస్తున్న మన్యంకొండ అనే ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి 12 తులాల బంగారం అపహరించిన ఘటన చోటుచేసుకుంది.

ఎండాకాలం కావడంతో ఇంటి తలుపులు తెరిచి తలుపు అడ్డంగా కూలర్ పెట్టి కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లోనే నిద్రపోగా గుర్తుతెలియని దుండగులు చొరబడి ఫ్రిజ్ పైన ఉన్న బీరువా తలం తీసుకొని బీరువాను తెరిచి 12 తులాల బంగారం అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఉదయం నిద్రలేచిన తర్వాత చోరీ జరిగిన విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి చోరీ జరిగిన ఇంటిని సందర్శించి పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన ఎంపీ బీబీ పాటిల్ అనుచరుడు

**సంగారెడ్డి మార్చి 24**

బీజేపీరాష్ట్రకార్యాలయంలోజహీరాబాద్ బీజేపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రధాన అనుచరుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,సెన్సార్ బోర్డు సభ్యులు కామారెడ్డి జిల్లాకు చెందిన అతిమాముల రామకృష్ణా గుప్త ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో భాజాపా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్న అని అన్నారు.గత పదేళ్లుగా ఎంపీ బీబీ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# తెలంగాణా రాష్ట్రాన్ని దోచుకొని తిన్నది కే.సి. ఆర్. కుటుంబం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి.

**హన్మకొండ జిల్లా /అక్షరం న్యూస్ :**

అసలు తెలంగాణ ద్రోహులు మీరు, తెలంగాణాను దోచుకు తిన్నది మీరు, మీరు చేసిన పాపాలకు, ప్రజలకు మీరు చేసిన అన్యాయలకు ప్రజలు మిమ్ములను రాళ్ళతో కొట్టాలి.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ పత్రికకు ఇచ్చిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.హరీష్ రావు జనగామా పర్యటనలో భాగంగా నువ్వు మాట్లాడిన మాటలు వింటే ప్రజలు నవ్వుకుంటున్నారు.ఇంకా మీరు ఎవరిని మభ్య పెడుదామని ఈ కళ్ళ బొల్లి మాటలు మాట్లాడుతూ మీరు తిరుగుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు కూడా కాలేదు అప్పుడే మాపై నిలదీస్తున్నారు.. మీరు అధికారంలో ఉండి 10 సంవత్సరాలు ఉండి చేసింది ఏంటో చెప్పాలి అన్నాడు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో 120 మంది చనిపోయారని అంటున్నావు, నువ్వు ఎవ్వరిని రెచ్చ గోడుతున్నావు? తెలంగాణా ఉద్యమంలో విద్యార్థులను రెచ్చగొట్టి వారి ప్రాణాలు తీసుకున్నది నీవు కదా.120 మంది ప్రాణాలు పోయినావు అంటున్నావు చూపిస్తావ ఎవరివి ప్రాణాలు పోయినవి, ఎక్కడ పోయినవో.గత ప్రభుత్వ పాలకుల వైఫల్యం వల్ల జరిగిన పాపం అన్నాడు.మీ మరదలు కల్వకుంట్ల కవిత ఏ ఉద్యమంలో పాల్గొన్నది. ఏం సమాజ సేవ చేసిందని ధర్నాలు చేసారు. ప్రజలకు తెలవడం లేదా.మందు సీసాలు అమ్ముకున్నందుకు ధర్నాలు ఉద్యమాలు చేయనుండేనా.మీరు ఇంకా అధికారంలో ఉన్నారు అనుకుంటున్నారా.తెలంగాణాలో వేల కోట్ల అప్పులు పెరిగాయంటే అది కేవలం మీ ప్రభుత్వమే కారణం.మీ ప్రభుత్వం చేసిన పాపాలకు కుటుంబం మొత్తం జైల్లో ఉండాలి.ఏం మాట్లాడుతున్నావ్ హరీష్ రావు 100 రోజుల్లో ఆరు గ్యారంటీ పతకాలు అమలు కాలేదంటావా.కండ్లు ఉండి చూడలేని కబోదివి నీవు నీ కండ్లకు అగుపడటం లేదా.మహిళలు బస్సుల్లో తిరగడం లేదా, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇవేమీ నీకు కనబడటం లేదా అని ప్రశ్నచాడు.మీ మీద, మీ ప్రభుత్వం మీద నమ్మకం లేకనే ఈ రోజు మిమ్ములను ప్రజలు పక్కకు నెట్టేశారు.మీరు పదేళ్ళలో చుపించనది మేము మూడు నెల్లల్లో చూపించాం అన్నాడు.హరీష్ రావు మీ మామ మీ బావ ఇక్కడ వరంగల్ కు వచ్చి చేసిన వాగ్దానాలు మర్చిపోయావా.ఈ రోజు వరంగల్ జిల్లాను మీరు ఆరు ముక్కలుగా చేసి వరంగల్ అభివృద్ధిని మర్చిపోయావు.ఈ రోజు సమ్మక్క సారలక్క, వేయి స్థంబాల దేవాలయం, రామప్ప లాంటి కాకతీయ రాజులు పరిపాలిన్చినటువంటి ఓరుగల్లు వరంగల్ ను బ్రిడ్జి కింద నుండి పోయే విధంగా చేసావు.వరంగల్ జిల్లలో ఉన్నటువంటి ఆస్తులను కుదవపెట్టి దోచుకుపోయింది. మీ మామ



కేసిఆర్ కాదా.కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు మీద లక్షల కోట్లు దోచుకున్నది మీరు కాదాఅని అడిగాడు.తమ ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లితే తాము చేసిన పాపాలు ఎక్కడ పోతాయనే ఉద్దేశం తో ఇష్టం వచ్చినట్టుగా మాట్లడితే ఊరుకుంటాము అనుకుంటున్నావా.ఈ రోజు మీరు రైతుల పంటల గురించి మాట్లాడుతున్నారా. రైతుల పంటల పాపం మీది కాదా అని ప్రశ్నించాడు.మా ప్రభుత్వాన్ని మెచ్చుకోకున్నా ఫరవా లేదు కాని మా మాపై అభాండాలు వేయడం సరికాదు.అసలు తెలంగాణ ద్రోహులు మీరు తెలంగాణాను దోచుకు తిన్నది మీరు మీరు చేసిన పాపాలకు, ప్రజలకు మీరు చేసిన అన్యాయలకు ప్రజలు మిమ్ములను రాళ్ళతో కొట్టాలని పత్రికా విలేఖరులకు ఒక ప్రకటనలో తెలియ చేసారు.

# హాస్పటల్ వర్కర్ల కనీస వేతనాలు జీవోను సవరించాలి

## ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలి...సిఐటియు డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 24/ అక్షరం న్యూస్ : షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ కనీస వేతనాలు జీవోల్లో హాస్పటల్ వర్కర్లకు వర్తించే జీవో ఆర్ టి నెంబర్ 71 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఈ జీవో వాస్తవాలకు విరుద్ధంగా కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని ఈ జీవోను సవరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్ల సమావేశంలో బ్రహ్మాచారి మాట్లాడారు గత 12 సంవత్సరాలుగా కనీస వేతనాలు జీవోల సవరణ జరగలేదని దీనివల్ల రెండుసార్లు వేతనాల పెరుగుదలను కార్మికుల నష్టపోయారని సిఐటియు పేర్కొన్నది తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుసార్లు పిఆర్సి ని ప్రకటించిన ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కనీస వేతనాలు జీవోలను సవరించలేదని సిఐటియు విమర్శించింది రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నోటిఫికేషన్ లో అన్ స్కిల్డ్ కార్మికులకు 12932 వేతనాన్ని నిర్ణయించడం చాలా అన్యాయమని సిఐటియు పేర్కొన్నది పాత జీవోలోని మూలవేత్తనానికి డి ఎ పాయింట్లు 1768ను కలిపి వేతనాన్ని ప్రతిపాదించారని ఇలా ప్రతిపాదించటం కనీస వేతన చట్టానికి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమని సిఐటియు పేర్కొన్నది గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కనీస వేతనాలు జీవోల సవరణ కోసం అనేక పోరాటాలు నిర్వహించామని నాటి ప్రభుత్వం పోరాటాలను పెడచెవిన పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్ట ప్రకారం కనీస వేతనాలను సవరిస్తారని మెరుగైన వేతనాలు వస్తాయని కార్మికుల ఆశించారని సిఐటియు తెలిపింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయిందన్న తీరుగా కనీస వేతనాలు జీవాలను నోటిఫికేషన్ ఇచ్చారని సిఐటియు విమర్శించింది గడిచిన 12 సంవత్సరాల కాలంలో ద్రవయోల్బణం సగటున 6.4శాతం ఉందని నిత్యవసర సరుకుల ధరలు 200 శాతం నుండి 300% వరకు పెరిగాయని సిఐటియు గుర్తుచేసింది కనీస వేతనాలు చట్టం 1948 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం మరియు 1992 సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని ఈ ప్రతిపాదనలో తక్షణమే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది కనీస వేతనాలు నిర్ణయానికి డాక్టర్ అక్ట్రయిడ్ ఫార్ములాను అనుసరించి కుటుంబం యూనిట్ గా నిత్యావసర సరుకుల ధరలు విద్యా ,వైద్యం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని వేతనాలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు ప్రస్తుత ధరలను పరిగణలోకి తీసుకుంటే కార్మికులకు కనీస వేతనం 28 223 రూపాయలు ఉండాలని అదేవిధంగా విడిపి రేటు 16 రూపాయలు ఉండాలని సిఐటియు డిమాండ్ చేసింది కేటగిరీల మధ్య వ్యత్యాసం 15 నుండి 20 శాతం ఉండాలని సిఐటియు కోరుతుంది ప్రభుత్వ నియమించిన కమిటీలు ధరల పెరుగుదల ప్రజలకు కార్మికుల కొనుగోలు శక్తి అన్నింటినీ పరిగణలోకి తీసుకొని న్యాయబద్ధంగా షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాలను సవరించాలని సిఐటియు డిమాండ్ చేసింది కనీస వేతనాలను ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్ లకు కార్మికుల నుండి సవరణలను ప్రతిపాదించడం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది కార్మికుల అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్లకు సవరణలు చేసి కనీస వేతనాలు న్యాయబద్ధంగా నిర్ణయించి ఫైనల్ నోటిఫికేషన్లు జారీ చేయాలని లేని సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ సమావేశానికి ఏరియా హాస్పిటల్ అవుట్సో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమణ అధ్యక్షత వహించగా యూనియన్ నాయకులు కూమారి,రమణ, చిట్టెమ్మ,హైమ,శాంతమ్మ,కృష్ణ,నర్సింహా,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సంగ్రామ చరిత్ర విద్యార్థులు తెలుసుకోవాలి

**జి.ఎస్. శంకర్రావు**

**భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 24 /అక్షరం న్యూస్ :**

దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టేందుకు ఎంతోమంది వీరులు తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని అటువంటి వీరుల చరిత్రలు నేటితరం విద్యార్థులు తెలుసుకోవాలని వైజాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ జిఎస్ శంకర్రావు కోరారు. ఆదివారం నాడు పట్టణములోని దివ్య హైస్కూల్లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బండారు చంద్రరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జరిగిన సదస్సులో బీసీఆర్ ట్రస్ట్ భద్రాచలం కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా జిఎస్ శంకర్రావు మాట్లాడుతూ బ్రిటిష్ వారిని గడగడలాడించి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను అర్పించిన వీరులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులని కొనియాడారు. దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది వీరులు అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ వంటి మహానీయులు తమ ప్రాణాలను విడిచారని గుర్తు చేశారు. బిసిఆర్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కరోనా సమయంలో 250 మంది రోగులకు ఐసోలేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి సేవలందించిన ఘనత బిసి ట్రస్ట్ కే దక్కుతుందని కొనియాడారు. విద్యార్థులు విద్యతో పాటు చరిత్రలను కూడా తెలుసుకొని సమాజంలో సామాజిక సేవకు ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రస్ట్ లా కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు, బిసిఆర్ ట్రస్ట్ సభ్యులు రామరాజు కుంజ శ్రీనివాస్ దివ్య హైస్కూల్ కరస్పాండెంట్ కిషోర్ బాబు పాల్గొన్నారు


# తమ్మినేని పరామర్శించిన భద్రాచలం సిపిఐ ఎం బృందం



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 24 /అక్షరం న్యూస్ :**

అనారోగ్యం నుంచి కోలుకొని తెల్లారుపల్లి లో విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నీ భద్రాచల నియోజకవర్గ సిపిఐఎం పార్టీ బృందం ఆదివారం నాడు తన స్వగృహంలో కలిసి పరామర్శించి ఆరోగ్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం నాయకులతో తమ్మినేని మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు సీట్ల వచ్చినా రాకున్నా ప్రజలతో స సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం అధ్యనం చేస్తూ పరిష్కారానికి పోరాటాల రూపొందించుకోవాలని కోరారు. అమరవీరులు త్యాగ ఫలితమే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి అని నేటి తరం యువతకి సిపిఐ ఎం పోరాటాలను తెలియపరుస్తూ యువకుల్లో పార్టీని పెంపొందించాలని తద్వారా పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కార్యకర్తలు అందరూ ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తమ్మినేని భద్రాచల నాయకత్వానికి సూచించారు. తమ్మినేని పరామర్శించిన వారిలో సిపిఐ ఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి రాఘవయ్య రాంబాబు చిన్ను తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎంపి ఆస్పిరెంట్



**హన్మకొండ జిల్లా /హైదరాబాద్ /అక్షరం న్యూస్ :**

హైదరాబాదులోని గౌరవ ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా రేవంత్ రెడ్డి ని కలిసిన వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ. ముఖ్యమంత్రిని గౌరవసన్మానం చేసి అభిమాన పూర్వకమైన జ్ఞాపికను అందించడం జరిగింది. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ లో అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తు, నిత్యం నాకు తోడుగా ఉంటు నాకు ఆశీస్సులు అందచేసిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు . వరంగల్ ఎంపి టికెట్ కూడ తప్పకుండా కటాయిస్తారని పూర్తి నమ్మకం రేవంతన్న మీద ఉందన్నారు. ముఖ్యమంత్రి అధ్వర్యంలో ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మొదటి నుండి కూడా నేను రేవంతన్న పీసీసీ కాకముందు నుండి రేవంతన్న ఆశయసాధనలో బాగాస్వాములమయ్యాము అన్నారు. రేవంతన్నకు పూర్తిగా కాంగ్రెస్ నాయకులు ప్రజలు సపోర్ట్ చేస్తున్నారని , మంచి ముఖ్యమంత్రి రేవంతన్న రావడం చాలా ఆనందంగా ఉందన్నాడు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనడిపిస్తూ నిరిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వల్లాల జగన్ మహేష్ ఉదయ్ పాల్గొన్నారు .

# పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 24/ అక్షరం న్యూస్ : పట్టణ ప్రజలకు ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రశాంత వాతావరణంలో ఆనందంగా హోలీ పండుగ చేసుకోవాలని సూచించారు. ఇతరులను ఇబ్బందులకు గురి చేయొద్దని చెప్పారు. గోదావరి స్నానానికి వెళ్ళినప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. పండుగ వలన ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని చెప్పారు.

# ఎమ్మెల్యే గారు మా బాధలు పట్టించుకోండి

## -కేటీఆర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గేటుకు వినతి పత్రం





**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 24 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణంలో గత 22 రోజుల నుండి పనులు లేక అవస్థలు పడుతున్నామని పవర్లూమ్ ఆసాములు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కేటీఆర్ కు మా బాధలు చెప్పుకుందాం అంటే గత పది పన్నెండు రోజుల నుండి అందుబాటులో ఉంటలేరని మండిపడ్డారు. సిరిసిల్ల నియోజకవర్గం నాకు రాజకీయ జన్మనిచ్చిందని సిరిసిల్లలో వారానికి రెండు రోజులు అందుబాటులో ఉంటానని ప్రగల్బాలు పలికిన కేటీఆర్ గత పది పన్నెండు రోజుల నుండి సిరిసిల్లకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అందుబాటులో ఉంటూ సిరిసిల్లలోని 22 వేల మంది పవర్లూమ్ ఆసాములు కార్మికులను వెంటనే ఆదుకోవాలని సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గేట్ కు వినతి పత్రం సమర్పించారు.

# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 24/ అక్షరం న్యూస్ :**

స్థానిక రూపా స్కూలు భద్రాచలం నందు రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షురాలు మహాలక్ష్మి చేతులమీదుగా 10 సైకిళ్ళు ఆడపిల్లలకి ఉచితం గా పంపిణి చేయటం జరిగినది. భద్రాచలం క్లబ్ మరియు హైదరాబాద్ నార్త్ క్లబ్ వారి సహకారం తో ఈ కార్యక్రమం చేయటం జరిగింది. రోటరీ ఎల్లపుడూ సమాజ సేవ కార్యక్రమాలు చేస్తూ పేద విద్యార్థులకు ప్రతి సంత్సర%శీ% సైకిల్స్ పంపిణీ చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కోశాధికారి విద్యాసాగర్, పాస్ట్ ప్రెసిడెంట్ యశోద రాంబాబు, నాగేశ్వరరావు, మునికేశవ్,రఫీ అజయ్ కుమార్, సానికొమ్ము బ్రహ్మ రెడ్డి,జక్కం వేణు,మధు, బాలాజీ పలివెల రవికుమార్,అజీమ్, వీరభద్రం,చలపతి, ప్రసన్నకుమార్,రాజేష్, శ్రీనివాస్,నంసింహారావు, రామకృష్ణ,హిందులీల, రాహుల్ విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**సిపి సునీల్ దత్ ఆదేశాలతో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు నేతృత్వంలో**
**ఖమ్మం నగరంలో స్పెషల్ డ్రైవ్..**
**ట్రాఫిక్ నిబంధనలను బ్రేక్ చేసిన వారికి ఫైన్లు వేస్తూ...**
**అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు...**



**ఖమ్మం/తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు.. ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు చేపట్టారు.. ఈ సందర్భంగా యువత తమ ఖరీదైన వాహనాలకు అధిక సౌండ్ వచ్చే సైలెన్సర్లు బిగించుకుని ప్రజలకు ఇబ్బంది కలిగించే వాహన దారులను, మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను మరియు రాష్ డ్రైవింగ్ చేసే వారిపై ట్రాఫిక్ పోలీసులు చర్యలుచేపట్టారు... మరొకవైపు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ఫైన్లు విధించి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవేర్నెస్ కల్పించారు.. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఎస్ఐలు వెంకన్న రవి, ఆర్ ఎస్ ఐ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు...

## కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా మార్చి 24 (అక్షరంన్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

# పెద్దపల్లి పార్లమెంట్‌లో కాంగ్రెస్‌కి ఎదురుగాలి

**కాకా మనవడి వంశీ కి టికెట్ ఇవ్వడం పట్ల సర్వత్ర వ్యతిరేక పవనాలు.**
**ఇప్పటికే కాక తనయులు ఇద్దరు ఎమ్మెల్యేలు.**
**వారి మనవడు కూడా పెద్దపల్లి ఎంపీ టికెట్.**
**కాంగ్రెస్ అధిష్టానం పై కార్యకర్తల నాయకుల నిరుత్సాహం.**
**ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండా మోయడమేనా! ఇంకెప్పుడు గుర్తిస్తారు కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్న కార్యకర్తలు.**
**రాజకీయ ఓనమాలు తెలియని వంశీని వ్యతిరేకిస్తాం స్పష్టం చేసిన ఎమ్మార్పీఎస్ మాదిగ సామాజిక సంఘం**







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 24/అక్షరం న్యూస్:**
పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ను కాక మనవడైన వంశీ కృష్ణకు కేటాయించడం పట్ల పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో లో నిరసన సెగ రోజురోజుకు చెలరేగుతుంది.కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు వంశీ కి పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించి పొరపాటు చేసిందని స్థానికంగా ఉన్న మాదిగ సామాజిక సంఘానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండా మోసిన వారిని జండా మోయడానికి పరిమితం చేసి అవకాశం వచ్చినప్పుడు టికెట్లు కేటాయించకుండా వలసవాదులకు రాజకీయ ఓనమాలు తెలియని డబ్బున్న ధనికులకు కుటుంబ రాజకీయం చేస్తున్న వారికి పార్టీ టికెట్ కేటాయించి కాంగ్రెస్ అధిష్టానం సీనియర్ నాయకులను కార్యకర్తలను విస్మరించడం సరైనది కాదని ఆరోపిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి ఎట్టి పరిస్థితుల్లో సహకరించమని స్పష్టం చేస్తున్నారు. ఎంఆర్పీఎస్ మాదిగ సామాజిక సంఘం గత కొన్నేళ్లుగా పెద్దపల్లి పార్లమెంటులో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ కేటాయించాలని ఎన్నోసార్లు విజ్ఞప్తులు టికెట్ కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ పక్కకు పెట్టి రాజకీయ కుటుంబాలకు ధనికులకు టికెట్లు కేటాయించడం పట్ల కాంగ్రెస్ అధిష్టానం వ్యవహరిస్తున్న తీరుపై సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 50 ఏళు గా గడ్డం వెంకటస్వామి కాక 30 ఏళ్లుగా రాజకీయం చేస్తూ ఎంపీగా మూడుసార్లు గెలిచి తర్వాత తన వారసుడైన వివేక్ ను ఎంపీగా గెలిపించి వినోద్ ను ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రి పదవి కూడా ఇప్పించారు కుటుంబ పాలనకు ఆజ్యం పోసిన కాక వారి తనయులు ఇద్దరు వివేక్ వినోద్ చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేలుగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు.అవకాశవాద రాజకీయాలు చేసుకుంటూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలలో జంపు జలాన్నిలుగా చేరుతూ మళ్లీ చివరికి కాంగ్రెస్లో చేరి ఇద్దరు పార్టీ టికెట్లు పొంది ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత తమ వారసుడైన వంశీని పెద్దపల్లి ఎంపీగా చేయాలని లక్ష్యంతో పార్టీ అధిష్టానాన్ని ఒప్పించి ధన బలం ఉపయోగించి టికెట్ తెచ్చుకున్నారని ఈ ఎన్నికల్లో వంశీకి సహకరించబోమని మాదిగ సామాజిక సంఘం ఎంఆర్పీఎస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇన్నేళ్లుగా ఎస్సి మాల వర్గానికి కొమ్ముకాస్తుందని మాదిగ వర్గాన్ని అణిచివేసే ధోరణి లో వ్యవహరిస్తుందని లోక్సభ ఎన్నికల్లో మాదిగ సత్తా చూపుతామని వారు ఎదురు తిరుగుతున్నారు.దీంతో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం లో మాదిగ సామాజిక సంఘం వ్యతిరేకంగా పనిచేస్తుంది కాంగ్రెస్కు ఎదురుగాలి తప్పడం లేదు.వంద రోజుల కాంగ్రెస్ పాలన 6 గ్యారంటీల అమలు చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు తప్ప నాలుగు గ్యారంటీలో మహాలక్ష్మి పథకం 2500, 500 గ్యాస్ సిలిండర్500,ఉచిత 200 యూనిట్ కరెంటు ఇప్పటికీ ఎక్కడ అమలు కావడం లేదు అనేది స్పష్టం అవతుంది.ప్రజలు కాంగ్రెస్ పాలనను అర్థం చేసుకొని తిరిగి కాంగ్రెస్ ను ఆదరిస్తారని ఆలోచన ఉన్న అధిష్టానానికి ప్రజల నుండి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయనేది గమనించకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఎక్కువగా ఓటర్ల సంఖ్య మహిళల యువతి యువకుల ఓట్లు కీలకం కానున్నాయి ఇప్పుడున్న యువతీ యువకులకు వివేక్ వెంకటస్వామి పేరున మర్చిపోయారని యువతీ యువకులు అంటున్నారు. ఇంకా వంశి ఎవరో ఎలా తెలుస్తుందని యువ ఓటర్లు ప్రశ్నిస్తున్నారు మిగతా పార్టీలైన బిజెపి వలసవాది ఎన్నడు బిజెపికి పని చేయని బిజెపిలో సీనియర్ నాయకులను విస్మరించి గోమాస శ్రీనివాస్ కు టికెట్ కేటాయించడం ఆ పార్టీలోని కార్యకర్తలను నాయకులను నిరుత్సవానికి గురిచేస్తుంది. రామగుండం నియోజకవర్గంలో గోమాస శీను అంటే ఎవరో తెలియదని బిజెపికి గోస తప్పడం లేదని యువతీ యువకులు అంటున్నారు.బిజెపి అధిష్టానం కూడా మాదిగ సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల వారు వ్యతిరేకంగా ఉన్నారు నేతకాని సమాజానికి చెందిన వ్యక్తికి టికెట్ కేటాయించడం పట్ల మాదిగలలో వ్యతిరేకత వెలుబడుతుంది.మాదిగ సామాజిక సంఘం ఇప్పటికే 7 అసెంబ్లీ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్థానిక నాయకులకే టికెట్ ఇస్తుందని మాదిగలకు టికెట్ ఇస్తే గెలిపిస్తామని ప్రచారాన్ని 11 నెలలుగా చేస్తూ వస్తుంది. చివరికి టికెట్ వంశీకి ఇవ్వడంతో నిరుత్సాహం తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది.
బి ఆర్ ఎస్ మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించకుండా టికెట్ కేటాయించకుండా మాల కులానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కేటాయించడం పట్ల ఎమ్మార్పీఎస్ మాదిగ సామాజిక వర్గం అసంతృప్తి వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కూడా వ్యతిరేకిస్తున్నారు.ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు వేరువేరుగా వలసవాదులుగా ఉండడంతో మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం చేయడంతో ఇటు ఎమ్మార్పీఎస్ మాదిగ సామాజిక వర్గం మరోవైపు ఆయా ప్రధాన పార్టీల సీనియర్ నాయకులు కార్యకర్తలు అసమ్మతితో వ్యతిరేకంగా పనిచేసే పరిస్థితులు నెలకొన్నాయి కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి మాత్రం ఎదురుగాలి తప్పడం లేదు మూడు పార్టీలలో ఏ అభ్యర్థిని ఆదరిస్తారో ఎవరిని గెలిపిస్తారో పోలింగ్ తేదీ వరకు ఫలితాలు వెలువడే వరకు మరి కొంతకాలం వేచి చూడాల్సిందే.


# జల్సాలకు అలవాటు పడి చోరీలు



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 23 (అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఫంక్షన్ హాల్స్ నందు చోరీలకు పాల్పడిన ముగ్గురు దొంగలను ఎల్ఎండి,కొత్తపెల్లి పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెలితే.....

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఖాన్ పురా కు చెందిన మహమ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గరలోని అమ్మనీష్ సెంటర్ నందు జిమ్ ట్రేట్నర్గా పనిచేస్తుండగా,ఆ సెంటర్ కు ఈత నేర్చుకోవడానికి వచ్చిన 12 సంవత్సరాల బాలుడిని పరిచయం చేసుకుని ఫంక్షన్ హాల్స్ నందు దొంగతనాలు చేయుటకు నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం ఎక్కడెక్కడో జరుగుతున్న శుభకార్యాల సమాచారాన్ని రహీం తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ మైసన్ బిన్ హది తో తెలుసుకొని ఆ ఫంక్షన్ హాల్స్ కు రహీం బాలుడిని తన బైక్ పై తీసుకెళ్లి, బాలుడి ద్వారా ఆజాగ్రత్తగా పెట్టిన వారి హ్యాండ్ బ్యాగ్స్ నుండి బంగారాభరణాలు, నగదు దోచుకుని బయటకు వచ్చి బైక్ పై పారిపోయేవారు. కరీంనగర్, బొమ్మకల్ , అలుగునూర్, హుజురాబాద్ లలోని పలు ఫంక్షన్స్ హాల్స్ నందు దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలు, ల్యాప్ టాప్, డబ్బులు చోరీ చేయగా వాటిలో కొన్నింటిని అమ్మడానికి శనివారం వరంగల్ కు బాలుడు, మై సన్ బిన్ హాది ఇద్దరు బైక్ పై వెళ్తుండగా, ఎల్ఎండి ఎస్సై బి. చేరాలు సిబ్బందితో కలిసి పట్టుకుని అరెస్టు చేసి వారి నుండి నాలుగు గ్రాముల బంగారు ఉంగరాలు, రెండు సెల్ ఫోన్లు , ఒక ల్యాప్ టాప్, మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకొని నిందితులు ఇద్దరినీ జైలుకు పంపించారు.ప్రదాన నిందితుడైన మహమ్మద్ రహీమ్ ను పట్టుకోవడానికి కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి టాస్క్ పోర్స్ సిఐ రవీందర్, ఎస్సైఐ సృజన్ రెడ్డి, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తి, ఎల్ ఎం డి ఎస్సై చేరాలు ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పడగా, దొంగిలించిన బంగారు సొత్తుతో ఏక్కడికైనా పారిపోదామని రహీం కరీంనగర్ బస్టాండ్ కు వస్తుండగా కరీంనగర్ జిల్లా పరిషత్ ఆఫీస్ ముందు పోలీసులు పట్టుకొని అతడి దగ్గర నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలను, రెండు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించారు. ముగ్గురు దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్ఎండి ఎస్సై బి. చేరాలు, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ శ్రీనివాస్, టాస్కోర్స్ సిబ్బందిని కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ప్రత్యేకంగా అభినందించినారు.

# నేడు చెన్నకేశవ స్వామి దివ్య రథోత్సవం





**కరీంనగర్, తిమ్మాపూర్ మర్చి 24 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలోని కేశవాద్రి కొండపై వెలసిన శ్రీ భూ నీళా సమేత చెన్నకేశవ స్వామి వారి 120వ అధ్యాయన బ్రహ్మోత్సవాలు 19-03-2024 తేది నుండి 26-03-2024 వ తేదీ వరకు జరుగుతుండగా, బ్రహ్మోత్సవాలలో భాగంగా 24-03-2024 తేది ఆదివారం శ్రీ చెన్నకేశవస్వామి వారి కళ్యాణాన్ని బ్రహ్మోత్సవాల నిర్వాహకులు అంగరంగ వైభవంగా జరిపించారు. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించే రథోత్సవ కార్యక్రమానికి రథం పైకి ఎక్కడానికి భక్తుల సౌకర్యార్థం 80వేల రూపాయలతో తయారు చేసిన ఇనుప నిచ్చేనను నారదాసు స్రవంతి-వసంతరావు దేవాలయానికి విరాళంగా అందజేశారు.అనంతరం శఖటోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు సోమవారం నిర్వహించే రథోత్సవంలో పాల్గొని చెన్నకేశవ స్వామి పరిపూర్ణ కృపాకటాక్షాలు పోందాలని బ్రహ్మోత్సవాల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగిలిపాలెం గ్రామ మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపిటిసి, సేవాదళ్ కార్యకర్తలు, దేవాలయ ధర్మకర్తలు,గ్రామ ప్రజలు,ఇతర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని చెన్నకేశవ స్వామి కళ్యాణాన్ని తిలకించి, శఖటోత్సవంలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి "పాలాభిషేకం"

### -పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మార్చ్ 24 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 కులాలకు కార్పొరేషన్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం పాత బస్టాండ్ సమీపంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు కటకం సత్తయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరముల నుండి ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరిన ఎన్నో వినతి పత్రాలు సమర్పించిన గత ప్రభుత్వం కార్పొరేషన్ ప్రకటించలేదని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాలతో పాటు ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ప్రకటించడం ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఆర్యవైశ్యుల ఆడబిడ్డ కల్వ సుజాత ను నియమించిన సందర్భంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలకవర్గా క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్ది రామచంద్రం, మద్ది శ్రీనివాస్, గూడెల్లి మదు, గుండ నాగేశం, పుల్లూరి అరుణ్ కుమార్, పబ్బ నాగరాజు, రంగా కిషన్, మారుతి, కరుణాకర్, పోకల శీను, పోకల వేణు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి పార్టీని సంస్థగతంగా బూత్ స్థాయిలో తీసుకుపోవాలి

### కారంగుల శ్రీనివాస్



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 24 (అక్షరం న్యూస్)**
ఆదివారం ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలోమండల సమావేశం నిర్వహించారు బిజెపి పార్టీని సంస్థగతంగా బూత్ స్థాయిలో తీసుకపోవడానికి . ఈ మండల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబీసీ మోర్చా కోశాధికారి తాత రవి యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సమావేశంలో మండల ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి శ్రీనివాస్, ఓ బి సి నలుగురు మోర్చా మండల అధ్యక్షుడిగా పెరవేణి సతీష్ యాదవ్ గార్లను నియమించారు. ఈ నియామకం ఈరోజునుండే అమలుకు వస్తాదని బిజెపి పార్టీ నాయకులు తెలిపారు మా ఎన్నికలకు సహకరించినటువంటి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మరియు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోషం ఓబీసీ మోర్చా కోశాధికారి తాత రవి యాదవ్ మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ మరియు మండల నాయకులు కార్యకర్తలుకు మా ప్రత్యేక ధన్యవాదాలుమా పై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ గెలుపుకు శాయశక్తుల పనిచేస్తానని హామీ ఇస్తున్నాను

# మరోసారి ప్రధాని నరేంద్ర మోడీని చేద్దాం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మార్చి 24 అక్షరం న్యూస్:**
మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు అన్నారు. మండలంలోని మోట్లపల్లి గ్రామంలో ఆదివారం రోజున బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు మాట్లాడుతూ బిజెపి ఎంపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ ని పెద్దపల్లి నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటరీకి పంపాలన్నారు. మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని 18 కులాల వారు అప్లై చేసుకున్న విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ధి చెందినవారు బిజెపికి పూర్తి మద్దతుగా ఉన్నారని ఎస్సీ రిజర్వేషన్ కోసం మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుతో బిజెపి కి మద్దతుగా ఉన్నారని అలాగే మహిళలకు 30 మూడు శాతం రిజర్వేషన్ తో మహిళలు సైతం బిజెపికే మద్దతు ఇస్తున్నారని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలు పర్యటిస్తూ లాభర్ది సంపర్క్ అభియాన్ పేరుతో కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందిన వారిని కలుస్తూ బిజెపికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోగుల శ్రీనివాస్, తోట శ్రీధర్, దాసరి కృష్ణ, కూస వెంకటేష్, గరిడేకిషన్, బొద్దు లక్ష్మణ్, పూరెల్ల దిలీప్, దేవేందర్, తాత రాజు, అజయ్, బంగారి సతీష్, నామని రవి, రజినీకాంత్, నాగరాజు, సముద్రాల శ్రీను, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశంలో బీజేపీ గెలిస్తేనే తెలంగాణ అభివృద్ధి

**దేశంలో బీజేపీ గెలిస్తేనే తెలంగాణ అభివృద్ధి**
**సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు**
**రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 375 రద్దు ఘనత మోదీకే దక్కింది**
**బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు**

నిజాంపేట, మార్చి 24: దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, 500 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రామమందిర నిర్మాణం, 375 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్ భారతదేశంలో కలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా మండల పరిధిలోని చల్మెడ శివారులో గల తిరుమలస్వామి, పెద్దమ్మతల్లి ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నందిగామ గ్రామ తాజా మాజీ సర్పంచ్ లద్ద ప్రీతిరాజగోపాల్‌ను కలిసి బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదవారి కష్టాలు ఎలా ఉన్నాయో.. వందరోజుల రేవంత్‌రెడ్డి పాలనలో కూడా అదేవిధంగా కనిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా ప్రతీ కార్యకర్త బాధ్యతగా తీసుకుని మూడోసారి మోదీకి ప్రధానమంత్రిగా అవకాశం ఇస్తే.. రూ.750 కోట్లతో అబుదాబిలో రామమందిర నిర్మాణాన్ని చేసుకుందామన్నారు. 100 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. అనంతరం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు తీగల శ్రీనివాసగౌడ్, ఆకుల రమేష్ పాల్గొన్నారు.



# నూతన జంటకు ఆశీర్వాదం.. జక్కంపూడి కి పరామర్శ..

**కొనసాగిన ప్రసాద్ రెడ్డి పర్యటన..**



ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

తల్లాడ/పెనుబల్లి: ఇటీవల అస్వస్థతకు గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బిల్లుపాడు మాజీ సర్పంచ్ జక్కంపూడి కృష్ణమూర్తిని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. తల్లాడ మండలం బిల్లుపాడు లోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పెనుబల్లి మండలం రంగారావు బంజరలో సోమరాజు సీతారామరావు కుమారుడు పవన్- పావని నూతన వధూవరులను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. కొత్త జంట రిసెప్షన్ కు హాజరై.. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులతో కలిసి దీవించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కీసరి శ్రీనివాసరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నవజీవన్, వంగా దామోదర్, వై.నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, బానోత్ నరసింహారావు, దీవిల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాల పై కేస్..

**నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు తిప్పితే చర్యలు.. టౌన్ ఎస్ఐ సంధ్య**



ఖమ్మం/తల్లాడ మధిర 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఆదివారం మధిర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలను మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తనిఖీ చేస్తుండగా వాహనాలకు నంబర్లు ప్లేట్ లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. సదరునెంబర్ ప్లేట్లు లేని బైక్స్ పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా వాహనాల చట్టం నిబంధనల మేరకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, చట్ట పరిధిలో ప్రతి వాహన యజమాని వ్యవహరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని టౌన్ ఎస్ఐ సంధ్య వాహనదారులకు సూచించారు.

## రామచంద్ర గూడెం లో ఘనంగా ముగిసిన దుర్గామాత ఉత్సవాలు





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 24 : మండలంలోని రామచంద్రగూడెంలో రెండు రోజుల పాటు నిర్వహించిన దుర్గామాత ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శనివారం అర్ధరాత్రి దాటాక దుర్గామాతకు గ్రామస్తులు ఊరుమ్మడిగా డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. తెల్లవారే దాక ఆలయం వద్ద డుబ్బులోళ్లు చెప్పిన కథలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉదయాన్నే డుబ్బులోళ్లు ఆలయం వద్ద గావు పట్టడంతో గ్రామస్తులు కోళ్లు, యాటలు బలిచ్చారు. మద్యాహ్నం దుర్గామాతకు ప్రతి ఇంచి నుంచి మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఒడి బియ్యం పోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు చల్లంగా ఉండాలని దేవతను వేడుకున్నారు. జనం భారీగా రావడంతో ప్రధాన రహదారి జనంతో నిండింది. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఏ ఇంటా చూసినా బందువులతో సందడి నెలకొంది. మాజీ సర్పంచ్ పయ్యావుల లావణ్యకుమార్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు ఆధ్యాత్మికతతో ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. నిర్వహకులు పాల్గొన్నారు.

## ముక్తి నారాయణ కు దయాకర్ రెడ్డి నివాళులు...



ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

ఏన్కూరు : మండలంలోని కాలనీ నాచారంలో ఆదివారం జరిగిన మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు తండ్రి ముక్తి నారాయణ దశదిన కర్మ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ హాజరయ్యారు. నారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ప్రహ్లాదరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, రాయల పుల్లయ్య, సక్రు నాయక్, బానోతు రామారావు, నల్లమల శివకుమార్, మైసారావు, సీతారాములు, శోభన్ తదితరులు పాల్గొన్నారు

# సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ..**

ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలి రోజున రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, బైక్‌లపై తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. వాహనాలపై గుంపులు గుంపులుగా ప్రయాణించవద్దని, ఒకవేళ అలా ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా హెూలీ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, అదేవిధంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, ప్రయాణీకులపైనా, వాహనాలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లరాదని ఆయన తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం (24-03-2024) ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం (26-03-2024) ఉదయం 6:00 గంటల వరకు ఆంక్షలు అమలులో వుంటాయని తెలిపారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్..**

హెూలీ పండగ నేపథ్యంలో మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్‌లు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు మూసివేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ నెల 25వ తేదీన హెూలీ పండుగను పురస్కరించుకొని సోమవారం (25-03-2024)ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం (26-03-2024) ఉదయం 6:00 గంటల వరకు వైన్స్ షాపులు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు, కల్లు దుకాణాలను 24 గంటల పాటు మూసివేయలని పోలీస్ కమీషనర్ సూచించారు.

## రాష్ట్ర ప్రజలకు హెూలి శుభాకాంక్షలు...

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



ఖమ్మం/తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హెూలి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హెూలి పండుగను రాష్ట్ర ప్రజలు సోమవారం కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. హెూలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని, సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హెూళీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల హామీల అమలు తో సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో విజయం కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి-ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో వెల్గటూర్ మాజీ ప్యాక్స్ చైర్మన్ పోనుగోటి రామ్మోహన్ రావు తో పాటు కిషన్ రావుపెట్ సత్యనారాయణ రావు, కుమ్మరిపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రభుత్వ విప్ అడ్లూరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి..అయిజ ఎస్సై విజయ్ భాస్కర్



గద్వాల జిల్లా/అయిజ మండలం/మార్చి24/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అయిజ మండలంలోని ప్రజలు యువకులు హెూలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు నేడు జరుపుకునే హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువకులు హెూలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు రసాయన కలర్స్ ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని,పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెూలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడప రాదుఅని అయిజ ఎస్సై విజయ్ భాస్కర్ అన్నారు.

# బిఆర్ యస్ పార్టీ విడనున్న ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు....?



ఖమ్మం /తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణానికి చెందిన ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ధూపాటి. భద్ర రాజు గత కొన్ని రోజులు గా బిఆర్ యస్ పార్టీ పోగ్రామ్స్ లో ఎక్కడ కనపడని పరిస్థితి అయితే బిఆర్ యస్ పార్టీ ని విడుతున్నట్లుగా విశ్వాసనియ సమాచారం.గత 30 సంవత్సరాలనుండి మొదట నుంచి టీడీపీ లో ఉండి 2001 సంవత్సరం లో తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్ గా గెలిచి ఉపసర్పంచ్ గా ఎన్నిక అయినారు.2009 నుంచి సత్తుపల్లి నియోజకవర్గం కి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వచ్చినప్పుడు నుంచి వారి ముఖ్య అనుచరుడుగా గత 15 సంవత్సరాలు గా ఉన్నారు.రెండు పర్యాయలు టీడీపీ మండల అధ్యక్షులు గా ధూపాటి భద్రరాజు ఉన్నారు. గతం లో సత్తుపల్లి నియోజకవర్గం లో మూడు సార్లు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కృషి చేయడం జరిగింది.ఆ తరువాత టీడీపీ నుంచి బి ఆర్ యస్ పార్టీ లోకి మాజీ ఎమ్మెల్యే సండ్ర తోనే పార్టీ మారడం జరిగింది.2018 నుంచి 2023 వరకు వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా 3 సార్లు పదవి 5 సంవత్సరాల వరకు ఉన్నారు.ఒక బీసీ నాయకుడిగా తల్లాడ పట్టణం మరియు మండలం లోనే అందరితో పరిచయలు ఉన్న వ్యక్తి.రాజకీయం గా ఒక నిబద్ధత కలిగిన వ్యక్తి,ఈయన తో పాటు ఉన్న నాయకులు కార్యకర్తలు తల్లాడ మండలం లో మరి కొంతమంది ఈయనతోనే పార్టీ మారానున్నట్లు సమాచారం.మండలం లో ఏమి జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి...



ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెల మృతి చెందిన సంఘటన ఆదివారం తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. బిల్లుపాడు గ్రామానికి చెందిన పదిమల నరసింహారావు రెండు గేదెలు మేత కోసం గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లాయి. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ వైర్లు తెగి ఆ గేదెలపై పడటంతో రెండు గేదెలు అక్కడికక్కడే దుర్మరణం చెందాయి .దీంతో బాధిత రైతు కంటపడి పెడుతూ తన జీవనాధారమైన గేదెలు మృతి చెందడంతో ప్రభుత్వం ఆదుకోవాలని, వాటి విలువ సుమారు లక్షన్నర ఉంటుందని రైతు తెలిపారు.

## మంత్రి పొంగులేటి హెూలీ శుభాకాంక్షలు..



ఖమ్మం/తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి విజయభాయ్ పరామర్శ..



ఖమ్మం/ వైరా మార్చి 24 (అక్షరంన్యూస్)

ఏన్కూర్ మండల పరిధిలోని కేసు పల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు విజయబాయి సురేష్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. అనంతరం సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సురేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సురేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆమె అన్నారు. ఆమెతోపాటు నల్లమల శివకుమార్ ,గిద్దగిరి సత్యనారాయణ ,పొదిలి అప్పారావు, బుచ్చయ్య, భాషా నాయక్ తదితరులున్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఒకటవ వార్డు రగుడులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 24 (అక్షరం న్యూస్)బీ సిరిసిల్ల పట్టణం ఒకటో వార్డు రగుడులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోనె ఎల్లప్ప ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు కమిటీ మరియు యూత్ కమిటీలను నూతనంగా ఎన్నుకున్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల స్కీంలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పరికపల్లి శ్రీనివాసరావు..





ఖమ్మం/వైరా మార్చి 24 (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండల పరిధిలోని పెద్ద మునగాల అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికిపల్లి శ్రీను పరామర్శించారు. ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న దేరంగుల భూలక్ష్మిని పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందించి అధైర్య పడవద్దు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో మరి కొంతమందిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప్పతల ఎల్లయ్య దేరంగుల వీరన్న, రాంబాబు, సోల శ్రీను, దాసరి వీరబాబు, ఎల్లయ్య, బాలరాజు, చందు పాల్గొన్నారు.

## కారేపల్లి మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్)

కారేపల్లి క్రాస్ రోడ్ విశ్వనాధపల్లి గ్రామ పంచాయతీ కలిపి మున్నూరు కాపు సంఘం నూతన కమిటీనీ సింగరేణి మండల మున్నూరు కాపు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గమిడి నర్సింహారావు, కార్యదర్శి ముత్యాల సురేష్, కోశాధికారి వాకటి సురేష్, గౌరవ సలహాదారులు కంచి రమేష్, పగడాల నాగేశ్వరావు నూతనంగా ఎన్నికయినా విశ్వనాధపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులు ఆవుల అంజయ్య, కార్యదర్శి సిద్ధంశెట్టి చిన నాగయ్య, కోశాధికారి ఆవుల సతీష్, గౌరవ సలహాదారులు ఉప్పు వెంకన్న, కమిటీ సభ్యులు బంధు మిత్రులు అందరు పాల్గొని విజవంతం చేశారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## సెల్‌టవర్ మాకొద్దు..

**8 వార్డులో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని స్థానికులు వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..**




ఖమ్మం/ వైరా మార్చి 24 (అక్షరంన్యూస్)

వైరా ఎనిమిదో వార్డులో సెల్ టవర్ నిర్మాణంపై ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ సెల్‌టవర్ నిర్మాణానికి మున్సిపాలిటీ అనుమతి ఇచ్చిందని వారు నిర్మాణదారుడ చెప్పడంతో స్థానిక ప్రజల అనుమతి లేకుండా మున్సిపాలిటీ తీర్మానాన్ని ఆమోదించారని మండిపడ్డారు. ఇళ్ల మధ్య సెల్‌టవర్ నిర్మాణం వల్ల అనేక ఆరోగ్య సమస్య లతో పాటు రేడియేషన్ ప్రభావంతో కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆందో ళన వ్యక్తం చేశారు. గ్రామంలో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికి జనావాసాల మధ్య నిర్మాణం తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. స్థానిక వైరా పోలీస్ స్టేషన్లో ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి24/అక్షరం న్యూస్:-మండల పరిధిలో జోగులాంబ జిల్లా ఇటిక్యాల నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బీఎస్పీ కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి ఎంజీ కృష్ణ, ఉపాధ్యక్షులు గద్దెపాగ మణి కుమార్ అన్నారు. ఆదివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి నుండి వార్డు స్థాయి వరకు పూర్తి కమిటీలు వేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మహనీయుల సిద్ధాంతాలను తెలియచేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రజలను ఓటు ద్వారా చైతన్యవంతం చేసి సీట్లను గెలిపించుకోవాలన్నారు.పార్టీ నియమించిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆకేపొగు రాంబాబు,గద్వాల నియోజకవర్గ ఉ ఎ ా ద , ్ య క ్ ్ ు ల ు సవరన్న,నర్సింహులు,నాగరాజు,ఆకేపొగు వినోద్ కుమార్,భాస్కర్,సీకేందర్,ఆకేపొగు బీసన్న,బొజ్జన్న ఇతరులు పాల్గొన్నారు.

# ఓదెలకు కోర్టును మంజూరు మండల ప్రజలు హర్షం



ఓదెల/ పెద్దపల్లి మార్చి 24 (అక్షరం న్యూస్)

ఓదెలలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్ట్ హైకోర్టు న్యాయవాది బార్ అసోసియేషన్ పులి దేవందర్ రెడ్డి సుల్తానాబాద్ కోర్ట్ వకీల్ అంబాల రాజు.. మూల శ్రీధర్ రెడ్డి, ఓదెల మండలం గూడెం సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి హైకోర్టు న్యాయవాది పొలాస శంకర్ గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, న్యాయశాఖ మంత్రిని , హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రిజిష్టర్ జనరల్, న్యాయశాఖ కార్యదర్శి కి అనేక పర్యాయాలు ఇక్కడి ప్రజల ఇబ్బందులను వారికి విన్నవించిన సందర్భంలో ఓదెలలో కోర్టు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన గత న్యాయశాఖ మంత్రి గారు కోర్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి కి చెప్పిన సందర్భంలో ఓదెలకు నూతన కోర్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని నూతన కోర్టు ఏర్పాటుకు జీవో13 ఇచ్చిందని హైకోర్ట్ న్యాయవాది బార్ అసోసియేషన్ అంబాల రాజు మరియు మూల శ్రీధర్ రెడ్డి తెలిపారు, ఈ యొక్క కోర్టు ఏర్పాటు వలన కేసులు సత్వరమే పరిష్కారం జరిగి ఇక్కడి ప్రజలకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోర్ట్ ఏర్పాటు కు.. సహకరించిన ఓదెల మండల గ్రామ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు. అన్నారు..

# తలపాగా చుట్టి..డోలు వాయించి..







**లోక్యాతండాలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సందడి**

**బంజారాలతో కలిసి హెూలీ.. కేళి**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 24 /అక్షర న్యూస్ :/

హెూలీని పురస్కరించుకొని సాయం సంధ్య వేళ పిల్లలు..యువతీ యువకులు..మహిళలు..పెద్దలు ..అంతా ప్రధాన సెంటర్ లో గుమి గూడి ఉండగా..కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అక్కడికి చేరుకొని వారిలో ఒకరిగా మారి మరింత సందడి చేశారు. ఈ ఘటన కూసుమంచి మండలం లోక్యా తండాలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. హెూలీ పండుగను పురస్కరించుకుని.. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి పొంగులేటి ప్రసాద్ రెడ్డి లోక్యా తండాకు వెళ్లి.. వారితో మమేకమై.. ఆడి పాడి సందడి చేశారు. గిరిజనులు వారి సంప్రదాయ సేవ్లాల్ పాకిడీతల పాగా చుట్టారు. ఆ తర్వాత డోలు చేత బట్టి వాయించి మరింత ఉత్సాహం నింపారు. కోలాటం ఆడుతూ.. వారి సంప్రదాయ నృత్యంలో అడుగులేస్తూ.. హెూలీ నీ ఆనందాల కేళి చేశారు. ఆ తర్వాత మాజీ ఎంపీపీ వడిత్యా తావూరియా, రాజుల నివాసాలకు వెళ్లి.. పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల నాటి సంప్రదాయాలను కొనసాగిస్తూ అందరూ కలిసి ఈ హెూలీని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మార్చి 24 /అక్షర న్యూస్ :/

కొయ్యలగూడెం దీప్తి పాఠశాలలో 1998 -99 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం కొయ్యలగూడెం బాలాజీ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమకు విద్య నేర్పిన గురువులతో వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేస్తూ చిన్ననాటి స్నేహితులతో ఆడి పాడారు. అనంతరం విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టిపోలు వెంకటేశం, బాతరాజు సత్యం, వల్లందాసు వెంకటేశం, బత్తుల రంగయ్య, బలిచాక రెడ్డి, బత్తుల దశరథ, అంబటి విజయ్, వెంకటనారాయణ, ఎండి యూసు సిద్దిన్, పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# ధరల అదుపులో నేతల విఫలం !

మార్చి 24 (అక్షరం న్యూస్)

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 40 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదు. వారిచ్చే డబ్బులకు లొంగరాదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించాలి. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. ఇప్పుడు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. అచ్ఛేదిన్ పోయాయన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తోంది. అయితే ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలను తగ్గించి మోడీ ఓట్లకు గాలం వేశారు. గత పదేళ్లలో వంటగ్యాస్ ధర తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. ఈ పెరుగుదలతో ఇక వంటింట్లోకి వెళ్లాలంటే గృహిణులు భయపడే పరిస్థితులు దాపురించాయి. గ్యాస్ పేలుతుందో ఏమో అని మహిళలు కలవరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్ సబ్సిడీ ఇస్తున్నా అది కొందరికి మాత్రమే అందుతోంది. ఇంతటి భయంకర పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకులు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజలు పాలకులు కర్చులపై చర్చించాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకులు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. దీనికితోడు ఇప్పుడు సబ్సిడీ మొత్తంగా తగ్గించేశారు. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. మోడీ ఏ ముహూర్తానా అడుగు పెట్టాడో కానీ పెట్రో ధరలతో పాటు గ్యాస్ ధరలు పెరుగుదలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పెరిగిన పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరల కారణంగా ఒక్కో కుటుంబంపై నెలకు కనీసం అదనంగా వేయి భారం పడనుంది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగు తున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఓ ఫ్లాట్ కొనుక్కోవడం కూడా దుర్లభంగా మారింది. రిజిస్ట్రేషన్, జిఎస్టీల ఛార్జీలే కనీసం 20 లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. వీటిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కేవలం ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్నాయి. ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించడం, తరవాత స్వారీ చేయడం అలవాటు చేసుకున్న నేతలను దూరం పెట్టి నిజాయితీగా పనిచేసే వారినే ఎన్నుకోవాలి.

# విభజన సమస్యలపై మాట్లాడని బిజెపి

**గెలుపు ధీమాతో టిడిపి అధినేత బాటు**

**గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం**

అమరావతి,మార్చి24 (అక్షరం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న ఎన్‌డిఎ కూటమి.. అక్కడి సమస్యలను ప్రస్తావించడం లేదు. అవినీతిపై మాట్లాడడం లేదు. గెలిస్తే ఏం చేస్తామో బిజెపి చెప్పడం లేదు. విభజన సమస్యలపై ప్రస్తావించడం లేదు. టిడిపి-జనసేన కూడా కేవలం బిజెపితో పొత్తు ఉంటే గెలుస్తామన్న ధీమాలో ముందుకు సాగుతోంది. ఇకపోతే గెలుపుపై టిడిపి అధినేత ధీమాలో ఉన్నారు. ఇందుకోసం అభ్యర్థులను మార్చడంలో కూడా టీడీపీ అధినేత వెనకాడట్లేదు. సర్వేలు, స్థానికంగా ఉన్న పరిస్థితుల ఆధారంగా మళ్లీ కసరత్తులు చేసి.. మార్పులు, చేర్పులు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావును విజయనగరం జిల్లా గజపతినగరంలో నిలపాలని ఆ పార్టీ అధిష్ఠానం యోచిస్తోంది. ఆయన గతంలో ఎచ్చెర్లకు ప్రాతినిధ్యం వహించారు. మొదట శ్రీకాకుళం అసెంబ్లీ స్థానాన్ని బీజేపీకి ఇచ్చిన ఆ పార్టీ.. తర్వాత వెనక్కి తీసుకుని ఎచ్చెర్లను కేటాయించింది. దీంతో కళాను గజపతినగరానికి మార్చే విషయమై చర్చ నడుస్తోందంటున్నారు. కొద్ది రోజుల క్రితమే గజపతినగరానికి కొండపల్లి శ్రీనివాస్‌ను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఆయనకు అంత అనుకూలత రావడం లేదని ప్రచారం జరుగుతోంది. చీపురుపల్లికి ప్రస్తుతం కిమిడి నాగార్జున ఇన్‌చార్జిగా ఉన్నారు. అక్కడ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును నిలపాలని టీడీపీ నాయకత్వం భావిస్తోంది. విశాఖలోని భీమిలిపై ఇంకా తర్జనభర్జనలు సాగుతున్నాయి. ప్రకాశం జిల్లా దర్శిలో ప్రవాసాంధ్రుడు గరికపాటి వెంకట్, ప్రస్తుత ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, గొట్టిపాటి లక్ష్మి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వెంకట్ కొంతకాలంగా ఆ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్, గుంతకల్లు, అన్నమయ్య జిల్లా రాజంపేట, కర్నూలు జిల్లా ఆలూరుపై టీడీపీ ఇంకా నిర్ణయానికి రాలేదు. కర్నూలు జిల్లా ఆదోని సీటును బీజేపీకి ఇచ్చారు. ఇప్పుడు దానిని వెనక్కి తీసుకుని ఆలూరు కేటాయించే ప్రతిపాదనపై మధ్య చర్చ నడుస్తోంది. లోక్‌సభ సీట్లలో ఇంకా ఒంగోలు, అనంతపురం, కడప, రాజంపేట అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇందులో ఒంగోలులో మాగుంట రాఘవరెడ్డిని నిలపాలని గతంలో అనుకున్నారు. కానీ ఢిల్లీ మద్యం కేసులో తాజా పరిణామాలతో రాఘవరెడ్డి స్థానంలో ఆయన తండ్రి, సిటింగ్ వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేరు ముందుకొచ్చినట్లు చెబుతున్నారు.

# కత్తులు నూరుతున్న పార్టీలు

**పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ**

**రేవంత్ పాలనాతీరుపై ప్రజల్లో భరోసా**

హైదరాబాద్,మార్చి24( (అక్షరం న్యూస్)

తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే అస్త్రం కాబోతున్నది. అయితే గత వందరోజుల పాలన తీరు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. ప్రజల్లో కూడా సానుకూలత ఏర్పడింది. దీంతో ఆ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గెల్చుకునేందుకు వ్యూహం పన్నుతోంది. మరీ ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరు ప్రజల్లో బాగా నాటుకు పోయింది. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం ఏర్పడుతోంది. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఏర్పడింది. అలాగే మోడీ పాలనా వైఫల్యాలను కూడా కాంగ్రెస్ ప్రచారంలో ఎండగట్టబోతున్నది. మరోవైపు ఎన్నికల్లో అభ్యర్థులను దింపడమే కష్టంగా మారిన తరుణంలో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి ఎంపి సీట్లు గెలవడం గడ్డుగా మారింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ మెల్లగా విమర్శలకు దిగుతున్నారు.

కేజ్రీవాల్ అరెస్ట్‌పై తొలిసారిగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం తెలంగాణ బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లతో పాటు ఇతర పార్టీలు ఉన్నా.. తారాస్థాయి పోరుమాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే ఉండబోతోంది. ఇటీవల చేసిన కొన్ని సర్వేల్లో బిజెపి,కాంగ్రెస్‌లకు మాత్రమే పోటీ ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. దీంతో ఆయా రాజకీయ పార్టీలు తమ నమ్మకమైన సంస్థలతో సర్వేలు చేయించు కుంటున్నాయి. సర్వేల్లో వచ్చిన ఫలితాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ.. తమతమ పార్టీల బలోపేతానికి కృషి చేసే ఆలోచనల పడ్డారు అగ్రనేతలు. పార్లమెంటులో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నియామకమైన నాటి నుంచి తనదైన శైలిలో ముందుకు పోతున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధ్యక్ష పదవిని చేతబూని.. అంపశయమీద ఉన్న తెలంగాణ కాంగ్రెస్‌కు ఊపిరి పోశారని రాజకీయ విశ్లేషకులు అప్పుడే చెప్పారు. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్నట్లు ఉన్న రేవంత్ రెడ్డికి.. పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు సాధించడం సవాల్ లాంటిదే. సర్వేల్లో చూస్తే.. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం ఉంది.. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

# పెట్రో ధరలకు విరుగుడు ఎలక్ట్రిక్ వాహనాలు

**తయారీదారులను ప్రోత్సహించనున్న ప్రభుత్వం**

**విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటే అసలు సమస్య**

న్యూఢిల్లీ,మార్చి24((అక్షరం న్యూస్)

ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్టిక్ర్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగగనుంది. ఇక చమురు ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్టిక్ర్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో ఎలక్టిక్ర్ వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్టిక్ర్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్టిక్ర్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

# హోళీ..వసంతాగమన సూచిక !



తిరుమల,మార్చి24((అక్షరం న్యూస్)

ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనిని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాడ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహూ.. కుహూ.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధురగానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోలీ..

# మరో ప్రపంచ రికార్డు అంచున ఎంఎస్ ధోనీ

హైదరాబాద్,మార్చి24( (అక్షరం న్యూస్)

ఐపీఎల్ 2024కి ముందు ఎంఎస్ ధోని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ సీజన్‌లో మహీ ఆటగాడిగా తన ప్రతిభను కనబరచనున్నాడు. కెప్టెన్సీ భారం నుంచి విముక్తి పొందిన ధోనీ.. మరోసారి సుదీర్ఘ సిక్సర్లు బాదాలని అభిమానులు ఆశిస్తున్నారు. దీంతో పాటు వికెట్ వెనుక చిరుతపులిలాంటి మహి చురుకుదనాన్ని చూసేందుకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో ఇప్పటి వరకు ఎవరూ చేరుకోలేని స్థానాన్ని ధోనీ సాధించే అవకాశం ఉంది.ఐపీఎల్ 2024లో ఎంఎస్ ధోని మరో ప్రపంచ రికార్డు సృష్టించనున్నాడు. ఐపీఎల్‌లో వికెట్ కీపర్‌గా, ధోనీ 138 క్యాచ్‌లు, బ్యాట్స్‌మన్‌ను 42 సార్లు స్టంప్ చేశాడు. ఐపీఎల్‌లో అత్యధికంగా అవుట్ చేసిన ఆటగాడిగా మహీ రికార్డు సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో వికెట్ వెనుక నుంచి మరో నలుగురు బ్యాట్స్‌మెన్‌ల ఇన్నింగ్స్‌ను ముగించడంలో ధోనీ విజయవంతమైతే, %ు%-20 క్రికెట్‌లో 300 అవుట్‌లు చేసిన ప్రపంచంలోనే మొదటి వికెట్ కీపర్‌గా నిలవనున్నాడు. టీ-20 క్రికెట్‌లో ఇప్పటివరకు మొత్తం 296 వికెట్లు తీసిన ధోనీ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో మహీ తర్వాత, వికెట్ వెనుక నుంచి మొత్తం 276 వికెట్లు తీసిన దినేష్ కార్తీక్ పేరు ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ పేరు మూడో స్థానంలో నమోదైంది. ఎంఎస్ ధోని ఐపీఎల్ 2024లో ఆటగాడిగా చివరిసారిగా కనిపిస్తాడని చాలా మంది భావిస్తున్నారు. గత సీజన్ ముగింపులో, ధోనీ తన అభిమానుల కారణంగా ఈ లీగ్‌లో మరో ఏడాది ఆడాలనుకుంటున్నట్లు చెప్పాడు. సీఎస్కే కెప్టెన్సీ నుంచి కూడా ధోనీ తప్పుకున్నాడు. ఆ తర్వాత ఈ సీజన్ ధోనీకి చివరి సీజన్ అని అందరూ నమ్ముతున్నారు. మహీ కెప్టెన్సీలో ఐదుసార్లు చెన్నై ఛాంపియన్‌గా నిలిచింది.

# శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం

- అందుకే మోకాళ్లతో నడిచి వెళ్లాను
- నటి జాన్వీకపూర్ వెల్లడి



హైదరాబాద్,మార్చి24( అక్షరం న్యూస్)

శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్ కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

# జపాన్‌లో స్వల్ప భూకంపం

**28వ ఫ్లోర్‌లో బిక్కుబిక్కుముంటూ రాజమౌళి**




'ఆర్ఆర్ఆర్'స్పెషల్ స్క్రీనింగ్‌లో భాగంగా చిత్ర దర్శకుడు రాజమౌళి ఆయన తనయుడు కార్తికేయ, నిర్మాత శోభూ యార్లగడ్డ ఇటీవల జపాన్‌కు వెళ్లిన సందర్భంలో... వారు బసచేసిన ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూప్రకంపనల వల్ల తాను భయాందోళనలకు గురయ్యానని కార్తికేయ ట్వీట్ చేశారు. భూకంపం అలర్ట్‌కు సంబంధించిన ఫొటో షేర్ చేసిన ఆయన.. జపాన్‌లో ఇప్పుడే భూకంపం వచ్చింది. నేను 28వ ఫ్లోర్‌లో ఉన్నా. భూమి కంపించడం చూసి కొద్ది క్షణాల్లో భూకంపమని అర్థమైంది. నేను చాలా భయపడ్డా. కానీ, నా చుట్టూ ఉన్న జపాన్‌వాసులు ఎలాంటి కంగారు లేకుండా.. ఏదో వర్షం పడుతున్నట్లు ఏమాత్రం చలించలేదని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. స్క్రీనింగ్ అయిపోయింది కదా. ఇండియా వచ్చేయండి, అక్కడ అంతా బాగానే ఉందా అని కామెంట్స్ చేస్తున్నారు. 5.3 తీవ్రతతో గురువారం ఉదయం జపాన్‌లో భూకంపం వచ్చింది. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. దీనిని దర్శకుడు రాజమౌళి తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. మార్చి 18న జపాన్‌లో ఈ సినిమా స్పెషల్ స్క్రీనింగ్ వేశారు. ఈ స్క్రీనింగ్‌లో రాజమౌళి పాల్గొన్నారు. అక్కడి వారు తనపై చూపించిన ప్రేమాభిమానాలను ఉద్దేశించి ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

# లంబసింగి దివి అందాల ఆరతబోత

హైదరాబాద్,మార్చి24( అక్షరం న్యూస్)

తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ ఇంట్లోకి వెళ్లిన తరువాత నటి దివికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. మెగాస్టార్ చిరంజీవి దివికి ప్రసంశలు ఇవ్వటమే కాకుండా, బిగ్ బాస్ షో్గ ÷నైల్ కి ప్రత్యేక అతిధిగా హాజరయి దివికి తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. తాను అన్నమాటకి తిరుగులేదని అందుకు తన సినిమా 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఈమధ్యనే విడుదలైన 'లంబసింగి' అనే సినిమాలో కథానాయిక పాత్ర పోషించింది. ఈ సినిమా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా. ఇందులో దివి ఆ వూర్లో ప్రజలందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సహాయం చేస్తూ, ప్రజల తరపున ప్రశ్నిస్తూ తన తండ్రితో అదే వూర్లో జీవనం సాగించే పాత్ర. అదే వూరికి కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగంలో జాయిన్ అయిన ఒక అబ్బాయి దివిని చూసిన మొదటి క్షణంలోనే ప్రేమించేస్తాడు, ఆమెనే పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె సాధారణ యువతి, ఆమె ఆ వూర్లో ప్రజలకి తన వంతు సాయం చేస్తూ, ముఖ్యంగా వైద్యంలో అక్కడ ఆసుపత్రిలో సేవలు చేస్తూ ఉంటుంది అనుకుంటాడు. ఆ కానిస్టేబుల్ పనిచేస్తున్న ఆ వూరు పోలీసు స్టేషన్ పై ఒకరోజు నక్సలైట్స్ వచ్చి దాడిచేసి స్టేషన్ లో వున్న తుపాకులను పట్టుకొని పారిపోతారు. అప్పుడు డ్యూటీలో లో ఆ కుర్ర కానిస్టేబుల్ వాళ్లలో దివి ఉండటం చూసి షాకవుతాడు. సాధారణంగా, మామూలుగా కనిపించే యువతీ ఒక నక్సలైట్ అని తెలుసుకొని, అతను ఏమి చేసాడు, చివరికి ఏమైంది అనేది ఆ సినిమా కథాంశం. దివి పాత్రలో రెండు వైవిధ్యమైన కోణాలున్నాయి. ఈ సినిమాలో ఆమె మేకప్ ఏమీ లేకుండా నటించడమే కాకుండా, తన నటనతో అందరినీ మెప్పించింది, ప్రశంశలు కూడా పొందింది. ముఖ్యంగా నక్సలైట్ గా దివి చేసిన పాత్ర అందరినీ మెప్పిస్తుంది.కథానాయిక గా ఎదిగిన దివికి ఈ 'లంబసింగి' సినిమాతో ఇంకా మంచి పాత్రలు వస్తాయని అనుకుంటున్నారు. ఆమె తన సాంఘీక



మాధ్యమంలో పెట్టిన తన ఫోటోలు. సాగర తీరంలో తన అందాలను ప్రదర్శిస్తూ వున్న ఫోటోలను ఆమె పోస్ట్ చేసింది. ఆ ఫోటోలకి నెటిజన్స్ కామెంట్స్ కూడా బాగా ఇస్తున్నారు. ఒక నెటిజెన్ అయితే 'దివి లో పుట్టల్సింది దారి తప్పి భువి లో పుట్టినవే నువ్వు' అని ఒక కామెంట్ పెట్టారు. దివి చీరలో తన అందాలను సముద్ర తీరంలో ప్రదర్శించిన ఫోటోలను అభిమానుల కోసం పెట్టారు, అవి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# జూన్‌లో డబుల్ ఇస్మార్ట్ విడుదల

హైదరాబాద్,మార్చి24( అక్షరం న్యూస్)





మాస్ ఆడియన్స్‌ను ఎంతగానో మెప్పించిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని నటించిన ఈ సినిమాకు సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' సిద్ధమైన సంగతి తెలిసిందే. దీని విడుదల తేదీపై రామ్ కామెంట్ చేశారు. ఈ చిత్రాన్ని ప్రకటించినప్పుడే మార్చి 8న విడుదలచేస్తామని వెల్లడించారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో వాయిదా వేస్తున్నట్లు ఇటీవల తెలిపారు. తాజాగా రామ్ ఈ సీక్వెల్ విడుదల వివరాలను తెలిపారు. జూన్‌లో 'డబుల్ ఇస్మార్ట్'ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అప్పటికి ఎన్నికల హడావిడి అంతా అయిపోతుందని.. అందుకే వాయిదా వేసినట్లు చెప్పారు. ఎట్టకేలకు రిలీజ్‌పై క్లారిటీ రావడంతో ఆయన ఫ్యాన్స్ సంతోషపడు తున్నారు. 2019లో విడుదలైన 'ఇస్మార్ట్ శంకర్' సూపర్ హిట్ కావడంతో దీన్ని హిందీతో సహా పలుభాషల్లో రీమేక్ చేశారు. అక్కడ కూడా విజయాన్ని అందుకుంది. అందుకే ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్‌ను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నారు. చార్మి, పూరీ జగన్నాథ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ సీక్వెల్ గురించి రామ్ మాట్లాడుతూ.. 'ఈ సారి వినోదం, యాక్షన్ అన్నీ డబుల్. మీ అందరికి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడానికి మేం తిరిగి వచ్చేశాం' అన్నారు.

# రామ్‌చరణ్ మూవీలో విలన్‌గా సంజయ్

హైదరాబాద్,మార్చి24( అక్షరం న్యూస్)

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో కొత్త సినిమా బుధవారం పూజా కార్యక్రమాలతో పట్టాలెక్కింది. ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటుడు సంజయ్‌దత్ ప్రతినాయకుడిగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చిత్రబృందం ఆయన్ని సంప్రదించినట్లు సమాచారం. కథ, తన పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండటంతో ఆయన ఓకే అన్నారని కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు, 'కేజీయఫ్ 2', 'లియో'లో సంజయ్ విలన్‌గా కనిపించారు. ఆయా చిత్రాలతో ఆయన తెలుగువారికీ చేరువయ్యారు. ప్రస్తుతం రామ్ నటిస్తోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో కీలకపాత్ర పోషిస్తున్నారు. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఇది సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. రామ్‌చరణ్‌కు జోడీగా



జాన్వీకపూర్ కనిపించనున్నారు. శివరాజ్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలుకానుంది. రామ్‌చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' పనుల్లో బిజీగా ఉండగా, 'దేవర' కోసం జాన్వీ వర్క్ చేస్తున్నారు.

# సైతాన్ విజయంపై జ్యోతిక ఆనందం

హైదరాబాద్,మార్చి24( అక్షరం న్యూస్)

దక్షిణాది కథానాయిక జ్యోతిక 25 ఏళ్ల తర్వాత బాలీవుడ్‌లో చేసిన సినిమా 'సైతాన్'. ఇందులో ఆమెతో పాటు అజయ్‌దేవగణ్ , ఆర్.మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. వికాశ్ భల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 8న విడుదలై మంచి వసూళ్లు రాబడుతోంది. బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల మైలురాయిని అధిగమించిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఈ సినిమా విజయం సందర్భంగా నటి జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రబృందంతో ఉన్న వీడియో షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'శితాన్ అంచనాలు




నిజం చేస్తూ విజయం సాధించింది. చిత్రబృందానికి అభినందనలు. కొన్ని సినిమాలు గమ్యస్థానాలు మాత్రమే. కానీ్గ ÷తాన్ జ్ఞాపకాలు, సృజనాత్మకత, ప్రతిభ ముఖ్యంగా చిరకాల స్నేహితులతో చేసిన ప్రయాణం. ఇంత గొప్ప చిత్రంలో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. నిర్మాణ సంస్థలు అజయ్‌దేవగణ్ ఫిల్మ్స్, పనోరమా స్టూడియోస్, జియో స్టూడియేస్‌కు కృతజ్ఞతలు అని జ్యోతిక పేర్కొన్నారు. కబీర్(అజయ్ దేవగణ్) తన కుటుంబంతో కలిసి సరదాగా గడిపేందుకు ఫామ్‌హౌస్‌కు వెళ్తాడు. దారి మధ్యలో దాబా వద్ద వనరాజ్ (ఆర్. మాధవన్) పరిచయమవుతాడు. అయితే అదేరోజు రాత్రి కబీర్ ఫామ్‌హౌస్‌కు వచ్చి ఫోన్ ఛార్జింగ్ అయిపోయిందని ఛార్జర్ కావాలని అడుగుతాడు. అలా ఆ ఇంట్లోకి ప్రవేశించిన వనరాజ్, కబీర్ కుమార్తె జాన్వీ(జాంకీ)ని హిప్నటైజ్ చేస్తాడు.

## రాజన్నను దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ మార్చి 24 అక్షరం న్యూస్:** తెలంగాణలో దక్షిణ కాశిగా ప్రసిద్ధి పేరొందిన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరీ స్వామిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామీ వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామన్నారు

## మెనూర్ గ్రామంలో హనుమాన్ భక్తులకు పండ్లు పంపిణి



**మద్నూర్ /మార్చ్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో పాదయాత్ర ద్వారా వెళ్తున్న హనుమాన్ స్వామి భక్తులకు మెనూర్ గ్రామస్థులు పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. భక్తులకు అన్ని రకాలుగా పండ్లు, ఫలాలు, మంచి నీటి బాటిల్లు అందుబాటులో ఉంచి వారికి సేవాలు అందించారు. బిచ్కుంద మండలం కేంరాజ్ కల్లాలి నుండి మీర్జాపూర్ ఆలయానికి హనుమాన్ భక్తులు పాదయాత్ర ద్వారా వెళ్తున్న భక్తులకు సేవా దృక్పధం తో మెనూర్ గ్రామస్థులు పండ్లు, పంపిణి చేసి హనుమాన్ స్వామి యొక్క భక్తిని చాటుకోవడం జరిగిందని తెలిపారు. ఉదయం నుండి అన్ని వర్గాల వారు హనుమాన్ పాదయాత్ర భక్తుల కొరకు సామజిక సేవాలలో పాల్గొని భక్తులకు తమ వంతు సేవాలు అందించారు. ఈ కార్యక్రమం లో గోవింద్, మాధవ్ గురూజీ, మారొతి, సాయిలు కాకా, గంగాధర్, నిజమోద్దీన్, విట్ట గౌడ్, నాగనాథ్ పటేల్, కుమ్మర్ రాములు, గంగారాం సిఆర్పీ, ఇరేష్ గొండ , మొదలగు వారు పాల్గొన్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన బాన్సువాడ పోలీసులు





**మద్నూర్ /మార్చ్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** బాన్సువాడ పట్టణంలోని బీసీ హాస్టల్ రోడ్డులో గల సాయితేజ తల్లిదండ్రులు హోలీ పండుగ ఆడవద్దని ఎండలు విపరీతంగా ఉన్నాయని చెప్పినందుకు సాయితేజ మనస్తపం చెంది గదిలో వెళ్లి ఆత్మహత్య యత్నం చేస్తుండటం తో స్థానికులు తక్షణమే పోలీస్ సిబ్బంది 100 డైల్ కు సమాచారం అందించడం జరిగింది. తక్షణమే పోలీస్ సిబ్బంది స్పందించి హుటాహుటిగా ఇంటి వద్దకు చేర్కొని ఆత్మహత్యత్నం చేస్కుంటున్నా సాయితేజ ను ప్రాణాలతో కాపాడటం జరిగింది. కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బంది యొక్క సేవాలను అభినందించడం జరిగింది. స్థానిక పోలీస్ సిబ్బంది సాయితేజ ను మనోధైర్యం కల్పంచారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చి మంచి జీవితం గడపాలని, మంచిగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు పేరు ప్రక్యాతాను యువత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్సై చంద్రయ్య, కానిస్టేబుళ్లు ఇద్రిస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని సన్మానం చేసిన యునుస్ పటేల్



**మద్నూర్ /మార్చ్ 24(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షయుడిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుర్లా గ్రామానికి చెందిన రాజు బస్వారాజ్ పటేల్ ను కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఆదివారం రోజున కుర్లా గ్రామంలోని రాజు పటేల్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు యునుస్ పటేల్ శాలువా, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు రాజు పటేల్ మాట్లాడుతూ డో%శీ%గ్లీ మండల అభివృద్ధి తో గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ క్షేత్ర స్థాయిలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలా సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న విధానాన్ని గ్రామ గ్రామన ప్రజలకు అవగాహన కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందె విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు అవసరమగు గ్రామాలలో నూతన సిసి రోడ్ల కోసం నిధులు మంజూరు చేసి సిసి రోడ్ల వ్యవస్తాను ప్రారంభించి ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు యునుస్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రాజు పటేల్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామన కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ విజయం కోసం ప్రతి ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒక సైనికులుగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. అభినందనలా కార్యక్రమం లో యునుస్ పటేల్, గజ్జు దేశాయి, గంగాధర్ పటేల్, డాక్టర్ రాజేందర్, బస్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే హోలీ నాటికి అర్హులంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లు

- ఆరు గ్యారంటీలతో అందరికీ లబ్ధి జరుగుతోంది..
- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- కూసుమంచి మంత్రి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ మార్చి 24 /అక్షరం న్యూస్:** అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చబోతోందని వచ్చే హోలీ నాటికి పేదలంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లల్లో ఉంటారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కూసుమంచి లోని మంత్రి పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో గిరిజన మహిళలు నాయకులతో కలిసి ముందస్తుగా రంగుల పండుగ సంబరాలు జరుపుకున్నారు. సతీమణి శ్రీలక్ష్మి తో కలిసి బంజారాలతో ముచ్చట.. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి.. తన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి వివిధ తండాల నుంచి వచ్చిన బంజారా మహిళలతో ముచ్చటించారు. సంప్రదాయబద్ధంగా జరుపుకునే హోలీ వేడుకల విశేషాలు వారి మాటల్లోనే తెలుసుకున్నారు. ఆ తర్వాత అందరికీ హోలీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీల అమలు ఆరంభమైందని అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందని అన్నారు. ప్రాధాన్యం ప్రకారం అందరికీ న్యాయం జరిగేలా మన పొంగులేటి శీనన్న కృషి చేస్తున్నారని అన్నారు. ఈ హోలీ పండుగను అంతా సంతోషంగా సంబరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం..





**ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్):** ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం మార్చి 24 సందర్భంగా జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన కార్యాలయంలో ఆదివారం జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి డాక్టర్ మాలతి, టీవీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు చేతుల మీదగా క్షయ వ్యాధి నిర్మూలనలో తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ లో మెరుగైన సేవలు అందించినందుకు ఉత్తమ ల్యాబ్ టెక్నీషియనగా ధనకొండ కృష్ణారావు, కుర్నవల్లి ఆరోగ్య మందిరం నుండి ఏఎన్ఎం ఆర్ సునీత కి అవార్డు అందించారు. ఈ సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఐ రత్న మనోహర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, టిబి సూపర్వైజర్ వై సురేష్ తదితర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ముదిరాజ్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించిన మీడియా ప్రతినిధులు



**పెద్దపల్లి టౌన్ మార్చి 24 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్యను పలువురు పెద్దపల్లి నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆదివారం ఘనంగా సన్మానించారు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్యతోపాటు అతని కుమారుడు పెద్దపల్లి మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ను పూలమాల శాలువాలతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు స్వీట్లు తినిపించారు కొలిపాక నర్సయ్య కొలిపాక శ్రీనివాస్ చిత్రపటాన్ని బహుకరించారు ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ డీఎఫ్సిఎస్ అధ్యక్షులుగా ఎన్నికైన తన తండ్రి కొలిపాక నర్సయ్యను సోదర భావంతో సన్మానించిన నియోజకవర్గ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు బీసీ నాయకునిగా ఎదుగుతున్న తరుణంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకతాటిపైకి వచ్చి సుస్థిరమైన పాలన అందించేందుకు ఈ కార్యక్రమం నాంది కావాలన్నారు తన తండ్రి కొలిపాక నర్సయ్య డిఎఫ్ సిఎస్ చైర్మన్ కావడానికి కృషి చేసిన ముదిరాజు సోదరులతో పాటు తమకు అండగా ఉంటున్న అన్ని బీసీ కులాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే మీడియా సోదరులకు తమ అండదండలు ఉంటాయని నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శ్రీనివాస్ మామిడాల కుమార్ తిర్రి శంకర్ గౌడ్ ఎన్ తిరుపతి మారుపాక అంజి రాజు యాదవ్ వంశీ దుర్గం లక్ష్మణ్ తిర్రి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా హోలీ సందడి...





- హోలీ పండుగ సందడి చేసిన యువకులు,మహిళలు...

**ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలో ఆదివారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. పండగ సందర్భంగా వెంకట్యా తండాలో లంబాడి సాంప్రదాయ పద్ధతులకు అనుగుణంగా మహిళలు డప్పు నృత్యాలు చేసుకుంటూ రంగులు చల్లుకుంటూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఇకపోతే చిన్నారులు, యువకులు రహదారులపై నడుచుకుంటూ కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ తమ ఆనందోత్సవాలు రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు.
యువత వీధుల్లో తిరుగుతూ సవాసగాళ్లను రంగుల్లో ముంచెత్తారు. బైక్ ల మీద కేరింతలు చేస్తూ యువకులు సందడి చేశారు. పండుగ సందర్భంగా గిరిజన తండాల్లో హోలీ సంబరాలు హోరెత్తించాయి. గ్రామాల్లో హోలీ పండుగలో భాగంగా మహిళలు బంజార నృత్యాలు అలరించారు. డప్పు చప్పుళ్లకు నృత్యం చేశారు.

లంబాడీల ఐక్యవేదిక (లైవ్) జిల్లా ఇన్చార్జి బాలునాయక్ హోలీ పండుగను పురస్కరించుకొని గ్రామంలోని నాయకులకు, యువకులకు, మహిళలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయక్, కార్భారీ లు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందు తరాల వాళ్లకు మన సంస్కృతి సాంప్రదాయ జాజిరి ఆట ఐలయ్య యాదవ్



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 24(అక్షరం న్యూస్):** ఓదెల మండలం హరిపురం గ్రామంలో పిల్లలతో కలిసి జాజిరి ఆట ఆడిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఈరోజులలో గ్రామాలలో పెద్దగా ఈ ఆటలు పట్టించుకోవడం లేదని మన ముందు తరాల వాళ్ళకి మన సంస్కృతి సంప్రదాయాలు ఆటలు పాటలు వారికి నేర్పించాలని భారతీయ సంస్కృతిని ప్రతి ఒక్కరు గౌరవించాలని మన జాజిరి ఆటను మరిచిపోకూడదని ఉద్దేశంతో చిన్నపిల్లలు మరియు గ్రామ పెద్దలతో కలిసి మెలిసి జాజిరి ఆడడం జరిగిందని మన పల్లెలలో నిండు పున్నమి వేళలకు తొమ్మిది రోజులు ఆడి పాడి చివరి రోజున కామ దానం చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి కృష్ణస్వామి , ఈది మల్లయ్య , అమ్ముల మల్లయ్య , తొట్ల సారయ్య , మాకోటి మల్లయ్య , రాజు ,అట్టపెల్లి వీరస్వామి , మాకోటి ఓదేలు , గ్యారబోయినర లింగయ్య , తొట్ల శ్రీకాంత్ , అట్టపెల్లి మధు , గడ్డంబన్నీ , మాటూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ పాదయాత్ర స్వాములకు ముస్లిం సోదరులు పండ్లు పంపిణీ



**మద్నూర్ /మార్చ్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం లచ్చన్ గేటు వద్ద ముస్లిం సోదరులు హనుమాన్ స్వామి భక్తులకు సోదరా భావం తో పండ్లు, ఫలాలు పంపిణి చేశారు. ఆదివారం రోజున బిచ్కుంద మండలం కేంరాజ్ కల్లాలి నుండి మద్నూర్ మండలం మీర్జాపూర్ ఆలయం వరకు హనుమాన్ పాదయాత్ర ద్వారా వెళ్తున్న భక్తులకు లచ్చన్ గేటు వద్ద షేకపూర్ గ్రామానికి చెందిన ముస్లిం యువకులు సామజిక సేవా భాగంగా భిన్నత్వంలో ఏకత్వం అనే సంకేతం కొరకు పాదయాత్ర ద్వారా వెళ్తున్న స్వాములకు అరటి పండ్లు, మంచి నీటి అందించి పాదయాత్ర వెళ్తున్న భక్తులకు అభినందించడం జరిగింది. షేకపూర్ గ్రామానికి చెందిన అజీమ్ పటేల్ ఆధ్వర్యంలో ఆయా గ్రామానికి చెందిన ముస్లిం యువకులు, పెద్దలు భక్తుల సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ పాదయాత్ర ద్వారా వెళ్తున్న సుమారు 1000 వెయ్యి మంది భక్తులకు పండ్లు ఫలాలు అందించి మానత్వ దృక్పతం చాటుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు ప్రజల ఆదరణ కలిగినటువంటి కల్లాలి మాజీ సర్పంచ్ రమేష్ దేశాయి అజీమ్ పటేల్ బృందం సభ్యులకు అభినందించింది వారికి శాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అజీమ్, అబ్బు (సుల్తాన్ పేట్ ), మేరాజ్ (మెనూర్ ), షేకపూర్ గ్రామానికి చెందిన అక్తర్, అబ్దుల్ ఉస్మాన్, ముబీన్, ఆహేమద్, తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హెూలీని పర్యావరణహితంగా జరుపుకోండి

**- సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 24 అక్షరం న్యూస్:** రంగుల పండుగ హెూలీని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉద్యోగులందరికీ ఆదివారం హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అలాగే మనకు మరియు పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

## అపోహాలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి..!

**- నేత్రదాత భూమయ్య సంస్మరణ సభలో వక్తల పిలుపు**
**- నేత్రదాత కుటుంబానికి సదాశయ అభినందన పత్రం**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 24 అక్షరం న్యూస్:** అపోహాలు వీడి, మరణానంతరం నేత్రదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కురుమల్ల భూమయ్య అనే నిరుపేద కూలి ఈనెల 14న అనారోగ్యంతో మృతి చెందాడు. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి కుటుంబ సభ్యులు భూమయ్య నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం కల్వచర్ల లో నేత్రదాత భూమయ్య సంస్మరణ సభను నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి భూమయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన భార్య లక్ష్మీ, కుమారుడు, కోడలు కుమార్-సింధు, కూతురు, అల్లుడు స్వరూప-తిరుపతి, సోదరుడు రాజయ్య, మనుమళ్లు, మనమరాళ్లు సుమంత్, కార్తీక్, మన్విత, శ్రీమాన్ష్ ను అభినందిస్తూ, వారికి సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేయడం జరిగింది..

## ఎల్ఓసి అందజేత

**- మంత్రి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 24 అక్షరం న్యూస్:** మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన ముల్లు శ్రేయాస్ అనారోగ్యంతో న్యూరో సర్జరీ సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ వో సి మంజూరు చేయించి మంత్రి గారి ఆసుపత్రి సహాయకుల ద్వారా ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో ముల్లు శ్రేయస్ తండ్రి ముల్లు మహేష్ కు అందజేయడం జరిగింది..2,50,000 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి మల్లు మహేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి పొంగులేటి హెూలీ శుభాకాంక్షలు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చ్ 24 అక్షరం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో ధ్వంసం చేసిన సాగునీటి కాలువలు పునరుద్ధరణ చేయాలి

**- డొంక రోడ్లు దగ్గర అండర్ పాస్ ఇవ్వాలి..**
**- రైతులు హైవే పనులు నిలుపుదలకి డిమాండ్..**
**- ఫీల్డ్ చానల్ తో సహా సాగు నీటి సరఫరా కాలువలు పునరుద్ధరణ కు హామీ ..**



**ఖమ్మం/ వైరా మార్చి 24 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు సమీపంలో రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం లో తమ పంట పొలాలు కు సాగునీరు అందించే కాలువలు ధ్వంసం చేసి వాటి పునరుద్ధరణ పై నిర్మాణ సంస్థ ప్రతినిధులు ను అడిగితే సరైన సమాధానం చెప్పకుండా దాటవేత ధోరణి ప్రదర్శించారు దీంతో వందలాది మంది రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేయడంతో నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఫీల్డ్ చానల్ తో సహా సాగు నీటి కాలువలు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ
డొంక రోడ్లు ఉన్న ప్రతి చోట అండర్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, వందల సంవత్సరాల ఉండే జాతీయ రహదారి కాబట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు భవిష్యత్తులో తలెతకుండా పంట కాలువలు పునరుద్ధరణ చేయాలి అని అన్నారు, సోమవరం ఎంట్రీ, ఎగ్జిట్ నుంచి సర్వీస్ రోడ్డు గండగలపాడు వరకు పొడిగింపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లెంపాటి రామారావు మచ్చా మణి, ఇమ్మడి వీరభద్రం, ఇమ్మడి సుధీర్, మచ్చా సత్యం,పల్లెబోయిన కృష్ణ కామినేని రవి చిత్తారు మురళి,పుచ్చకాయల రామయ్య,బాల్లెపోగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా..!





**- టిప్పర్లను పట్టుకుని... ట్రాక్టర్లను వదిలేసి...**
**- కరిగిపోతున్న చెరువులు, గుట్టలు**
**- నిద్రమత్తులో సంబంధిత అధికారులు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 24 (అక్షరం న్యూస్):** మట్టి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. సంబంధిత అధికారులెవ్వరూ పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడా ఇష్టారాజ్యంగా మట్టి అక్రమ రవాణా చేస్తున్నారు. మండలంలోని రత్నగిరి, గట్ల నర్సింగాపూర్, మాణిక్యపూర్ లో ఈ వ్యాపారం జోరుగా సాగుతోంది. సాధారణంగా కొండలు, గుట్టల నుంచి అయితే మైనింగ్ శాఖ అధికారులు, చెరువుల నుంచి అయితే ఇరిగేషన్ అధికారుల అనుమతులుండాలి. అయితే ఎటువంటి అనుమతులు లేకుండానే మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. మండలంలోని రత్నగిరి చెరువు నుండి ఆదివారం సెలవు దినం కావడంతో అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని స్థానిక ట్రాక్టర్ల తో మట్టిని ఇంటి నిర్మాణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో అక్రమ మట్టి రవాణాకు అడ్డు, అదుపు లేకుండా పోయింది. ప్రస్తుత రోజుల్లో మట్టికి చాలా డిమాండ్ ఉండడంతో ట్రాక్టర్ యజమానులు ట్రిప్పుకు రూ.1000 నుండి రూ .1500 వసూలు చేస్తున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లు మట్టిని తరలిస్తున్నాయి. వాహనాలు వేగంగా నడుపుతుండడం, రోడ్డుపై మట్టి పెళ్లలు పడుతుండడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కొందరు సిండికేట్ గా ఏర్పడి మట్టి దందా సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

**టిప్పర్లను పట్టుకుని.. ట్రాక్టర్లను వదిలేసి..**

ఆదివారం మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను వంగర పోలీసులు పట్టుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా రత్నగిరి గ్రామం నుండి హుజురాబాద్ పట్టణానికి మట్టి రవాణా తరలిస్తుండడంతో టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఇదిలా ఉండగా రత్నగిరి చెరువులో అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్లను వదిలేసి, టిప్పర్లను మాత్రమే పట్టుకొని కేసు నమోదు చేయడం వెనక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు విచారణ చేపట్టి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తున్న సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు..





**- బోరు బావుల్లో తగ్గిన నీటిమట్టాలు..**
**- ఎండిన వరి పొలాలు.. అటుపక్కే చూడని వ్యవసాయ అధికారులు**
**- ఆందోళనలో మెట్ట ప్రాంత రైతులు**
**- పశువులకు మేతగా పంట పొలాలు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 24 (అక్షరం న్యూస్):** ప్రస్తుతం వేసవికాలం ఎండలు మండుతున్నాయి. దీంతో మెట్ట ప్రాంతమైన భీమదేవరపల్లి మండలంలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఇక్కడి రైతులు ఎక్కువ శాతం బావులు, బోర్లపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం బావుల్లో నీరు అడుగంటడంతో పంటలు ఎండిపోతున్నాయి.అరుగాలం కష్టపడి వేసిన పొలాలు తమ కళ్లముందే ఎండుతుండడంతో రైతులు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. పోయిన వర్షాకాలంలో చెరువులు, కుంటలు నిండి మత్తళ్లు దూకాయి. దీంతో రైతులు వరి సాగు వైపు మొగ్గు చూపారు. అయితే ప్రస్తుతం ఎండలు ముదిరి తీవ్ర రూపం దాల్చడంతో వ్యవసాయ బావులు, బోరు బావుల్లోని నీరు అడుగంటిపోతోంది. దీంతో తాము పంట పొలాలకు సరిగా నీరు అందించలేకపోతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.వేలు వెచ్చించి వేసిన పంటలను దక్కించుకోవాలన్న తపనతో కొందరు రైతులు వ్యవసాయ బావుల్లో పూడిక తీస్తున్నారు. అయినా నీరు సరిగా అందక పంటలు ఎండుతున్నాయి. దీంతో చేసేదేమిలేక ఎండిన పంట పొలాల్లో పశువులను మేపుతున్నారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి, ముల్కనూర్, గొల్లపల్లి, ముస్తాఫాపూర్, గట్లనర్సింగాపూర్, భీమదేవరపల్లి, వంగర, రత్నగిరి గ్రామాల్లో వరి పైరు నీరందక ఎండిపోతుందని పలువురు రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. మండలంలో వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. యాసంగి పంటలను సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించకపోవడం, పంటలు ఎండిపోతుంటే కనీసం రైతులకు సూచనలు ఇవ్వడం లేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఓ పక్క పంటలు ఎండిపోతుంటే కనీసం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రైతుల కష్టాలు తీర్చాలని, ఎండిపోయిన పంటలను సర్వే చేసించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

**రైతులకు మోసం చేసిన గత ప్రభుత్వం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టులో ట్రయల్ రన్ పేరుతో రైతులను మోసం చేసిందని. రైతులు ఆరోపిస్తున్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో నీటిని నింపి పంట పొలాలకు నీరు అందిస్తుందనే ఆశతో పంటలు వేశామన్నారు. అయితే భీమదేవరపల్లి మండలానికి గౌరవెల్లి ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకు కాలువల నిర్మాణమే జరగలేదని, అలాంటప్పుడు ఇక్కడి భూములకు నీరు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అనేక విధాలుగా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కట్టిస్తానని నమ్మబలికి రెండోసారి అధికారంలోకి వచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపి గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసి, మెట్టప్రాంత రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# ఓదెలకు కోర్టును మంజూరు మండల ప్రజలు హర్షం

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 24 (అక్షరం న్యూస్):** ఓదెలలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్ట్ హైకోర్టు న్యాయవాది బార్ అసోసియేషన్ పులి దేవందర్ రెడ్డి సుల్తానాబాద్ కోర్ట్ వకీల్ అంబాల రాజు.. మూల శ్రీధర్ రెడ్డి, ఓదెల మండలం గూడెం సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి హైకోర్టు న్యాయవాది పొలాస శంకర్ గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, న్యాయశాఖ మంత్రిని , హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రిజిష్టర్ జనరల్, న్యాయశాఖ కార్యదర్శి కి అనేక పర్యాయాలు ఇక్కడి ప్రజల ఇబ్బందులను వారికి విన్నవించిన సందర్భంలో ఓదెలలో కోర్టు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన గత న్యాయశాఖ మంత్రి గారు కోర్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి కి చెప్పిన సందర్భంలో ఓదెలకు నూతన కోర్టు
ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని నూతన కోర్టు ఏర్పాటుకు జీవో13 ఇచ్చిందని హైకోర్ట్ న్యాయవాది బార్ అసోసియేషన్ అంబాల రాజు మరియు మూల శ్రీధర్ రెడ్డి తెలిపారు, ఈ యొక్క కోర్టు ఏర్పాటు వలన కేసులు సత్వరమే పరిష్కారం జరిగి ఇక్కడి ప్రజలకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోర్ట్ ఏర్పాటు కు.. సహకరించిన ఓదెల మండల గ్రామ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు. అన్నారు..



# తల్లాడ మండలంలో ఘనంగా ప్రాణి కొమ్మల ఆదివారం







**ఖమ్మం/తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామం లో ఆదివారం ప్రాణి కొమ్మల ఆదివారం క్రైస్తవ భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనకల్లు గ్రామంలో లా సాలెట్ మాత దేవాలయం రెవ్.ఫర్.నిఖిల్ బ్రదర్ జోయెల్ ఆధ్వర్యంలో గ్రామ పుర వీధులలో ప్రాణి కొమ్మలు, కొబ్బరి మట్టల ఆకులు, ఈత చెట్ల కొమ్మలకు అనేక రకాలైన పూలతో అలంకరించుకొని హోసన్నా హోసన్నా అంటూ ఆదివారం ఉదయం నుండి గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో క్రైస్తవ సోదరులు దేవుని స్తుతించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లా సలెట్ మాత దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఫాథర్ రెవ్. ఫర్ నిఖిల్ తెక్కినేత ,బ్రదర్ జోయల్ , మాట్లాడుతూ ప్రతి క్రైస్తవుడు 40 రోజులు ఉపవాస దీక్షలు మొదలై నేటికి చివరి ఆదివారం కావడంతో ఈ ఆదివారం నుండి గుడ్ ఫ్రైడే వరకు ఈవారం రోజులపాటు పవిత్ర వారంగా పిలవబడుతుందని క్రైస్తవ సహోదరులు అందరూ ఈ వారం రోజులు ఆడంబరాలకు పోకుండా మౌనం పాటిస్తూ యేసుక్రీస్తును ధ్యానించుకొని జీవించాలని వారు సూచించారు. ఉపదేశకులు అంథోని,క్రిస్టోఫర్, నూతనకల్లు విచారణ సంఘ క్రైస్తవులు, రవి,మేఘన, మనీషా పాల్గొన్నారు.

# మతోన్మాద బీజేపీని ఓడించడమే భగత్ సింగ్‌కి ఇచ్చే నివాళి..

- భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాధం,సామ్రాజ్యవాదం లపై పోరాడాలి..
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ లు పిలుపు..
- వైరా పట్టణంలో ప్రజా సంఘాల అధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి సభ,కాగడాల ప్రదర్శన..



**ఖమ్మం/వైరా మార్చి 24 (అక్షరంన్యూస్) వైరా** :మతోన్మాద బీజేపీ, మోడీని వచ్చే ఎన్నికలలో ఓడించడమే భగత్ సింగ్ కి ఇచ్చే నివాళి అన్ని భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాధంపై,సామ్రాజ్యవాదం లకు వ్యతిరేకంగా పోరాడాలనీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు.రాంబాబు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా శనివారం రాత్రి డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ,రైతు,వ్య.కా.స ప్రజా సంఘాల వైరా పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక బోడేపుడి భవన్ లో"ప్రజాస్వామ్య పరిరక్షణ దినం"సభనీ డి.వై.యఫ్.ఐ పట్టణ కార్యదర్శి షేక్.నాగుల్ పాషా అద్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బోడేపుడి భవన్ నుండి బస్టాండ్ మీదుగా రింగ్ రోడ్డు సెంటర్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు.జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం.స్వాతంత్ర్యం కోసం పార్లమెంటు పై పొగబాంబు లతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు.తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు.ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్ట%శీ% సిఏఏ అమలు చేస్తూ ప్రజలను మతాలవారీగా విడదీసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని,ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలో నూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య సృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు.ఈ దేశంలో కుల ,మత ,పేధ ,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తి ని ముందుకు తీసుకెళ్తు సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.బీజేపీ,మోడీ నిజమైన దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించలేదని,భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు.అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ, మోడీని ఓడించడమే భగత్ సింగ్ కి ఇచ్చే నివాళి అన్ని భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాధంపై, సామ్రాజ్యవాదం లకు వ్యతిరేకంగా పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గుమ్మా నరిసింహరావు మాజీ ఎంపిపి బొంతు సమత, ఎస్ ఎఫ్ ఐ నాయకులు ప్రేమ్, నాగరాజు,డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చిత్తారు మురళి, మాడపాటి సుజాత,సిఐటియు నాయకులు అనుమోలు రామారావు, సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు, ఎస్ కె జమాల్ మందడపు రామారావు నారికొండ అమరేంద్ర పైడిపల్లి సాంబశివరావు,మల్లెంపాటి ప్రసాద్, నాగిరెడ్డి, సంక్రాంతి చంద్రశేఖర్, సతీష్, పాసంగులపాటి చలపతిరావు యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అంబేద్కర్ కమిటీల నిర్మాణం



- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 24 (అక్షరం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య, రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో మండల, గ్రామ కమిటీలు నిర్మాణం చేపట్టినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తెలిపారు. ఆదివారం హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరి గ్రామంలో మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు పోవాలని అన్నారు. రత్నగిరి అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిట్టెంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా గడిపే పవన్, ఉపాధ్యక్షులుగా పార్నందుల కుమారస్వామి, కార్యదర్శిగా గడిపే రవీందర్, ప్రచార కార్యదర్శిగా చిట్టెంపెల్లి అనిల్, సహాయ కార్యదర్శిగా కడారి రాజేష్, కోశాధికారిగా పారునందుల ఆనందం, కార్యవర్గ సభ్యులుగా గడిపే సంపత్, ఆడెపు ప్రశాంత్, చిట్టెంపల్లి నరేష్, ఇల్లందుల అరుణ్, పారునందుల ప్రభాకర్, విష్ణు, గడపే బిక్షపతి, గౌరవ సలహాదారులుగా గడిపే ఆదాం, ఇల్లందు మధుకర్, చిట్టెంపల్లి చిరంజీవి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల బిక్షపతి, అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అశోక్, కో కన్వినర్ గడిపె అరుణ్ కుమార్, కొమ్ముల రవి, జేరిపోతుల ఐలయ్య, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పార్నందుల సురేష్, పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రామ్‌చందర్‌ను సత్కరించిన రిటైర్డ్ ఎంప్లాయిస్

**జ్యోతి నగర్ మార్చ్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులుగా నియమితులైన వడ్డేపల్లి రామచందర్ ను ఆదివారం ఎన్టిపి. గెస్ట్ హౌస్ లో ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం (రేవా) నాయకులు ఘనంగా సత్కరించారు. రేవా అధ్యక్షులు ఆకుల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి సత్తు ముత్యాలు,చీఫ్ వైస్ ప్రసిడెంట్ తిరుమల సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు దుర్గం నర్సయ్య, దేవ లాలయ్య, సంయుక్త కార్యదర్శులు చెప్యాల శ్రీపతి రావు, ఈ. వెంకటేశ్వర్లు, బుర్ర రాజయ్య గౌడ్ లు కలిసి పలు అంశములపై వినతి పత్రం అందజేశారు. ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగులకు పర్మినెంట్ టౌన్షిప్ లో లో ఆఫీస్ వసతి కల్పించాలని కోరడమైనది. ప్రస్తుతమున్న విశ్రాంత ఉద్యోగుల 'పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం' 2017 రివైజుడ్ పే స్కేలు ప్రకారం ఇవ్వాలని కార్పొరేట్ యాజమాన్యం ఢిల్లీ వారిపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. ఈపీఎస్ - 95. ప్రస్తుతమున్న మినిమం పెన్షన్ ను రూపాయలు 1000.00 నుండి 7500.00 లకు డి ఏ తో కూడిన పెన్షన్ ఇచేలా కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరడమైనది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రివైజుడ్ స్కేల్ పై ఈపీఎఫ్ఓ ద్వారా ఈపీఎఫ్ 95 పెన్షన్లు సత్వరమే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరారు.



## స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో డాక్టరేట్ అవార్డు...




**మెదక్, బ్యూరో, హత్నూర, మార్చ్,24( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ అవార్డు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ పూర్తి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పీస్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ చైర్ పర్సన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదగా డాక్టరేట్ అవార్డు అందుకున్న మండల కాంగ్రెస్ యువత అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ అరుదైన గౌరవం స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ వారు సోషల్ సర్వీస్ కోటాలో డాక్టరేట్ అవార్డు ఇవ్వడం నాకు చాలా సంతోషకరం నేను చేసిన సోషల్ సర్వీస్ చేసిన పనులపై గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం చాలా సంతోషమైనది డాక్టరేట్ నా జీవితంలో ఎంతో ముఖ్యమైనదని అదేవిధంగా ఇకముందు మరింత ఉత్సాహంగా సమాజ సేవలు చేస్తాను డాక్టర్ ఆకుల రమేష్ స్ఫూర్తి సర్వీస్ ఇండియన్ సొసైటీకీ కృతజ్ఞతలు తెలుపుతూ వరిగుంతం కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## అక్రమ మట్టి రవాణా అరికట్టండి..

- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా పట్టించుకోరా..



**పెద్దపల్లి టౌన్ మార్చి 24 అక్షరం న్యూస్:** ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చాల్సిన అధికారులు పట్టించుకోవ డంలేదు... అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.. యదేచ్చగా అధికారుల కళ్ళు గప్పి అక్రమంగా మట్టిని దోచుకెళ్తున్నరాని దానిని అరికట్టాల్సిన బాధ్యత సంభందిత అధికారులదేనని పెద్దపల్లి పట్టణం శాంతినగర్ కు చెందిన సానికొమ్ము రాంరెడ్డి కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అనేక ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరిస్తున్నారని, అధికారులకు పిర్యాదు చేసినా స్పందించడం లేదని వాపోయారు. పెద్దపల్లి, జూలపల్లి, ఎలిగేడు తదితర మండలాల్లో గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తరలిస్తూ అక్రమార్కులు కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తూ సొమ్ములు చేసుకుంటున్న అక్రమ మట్టి వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ మట్టి దందాను అరికట్టాలని కోరారు.

## మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ..



**పెద్దపల్లి రూరల్, మార్చి 24 అక్షరం న్యూస్:** 5న జగ్జీవన్ రామ్ జయంతి, 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహణకు జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. చైర్మన్ గా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట్ల విజయ రమణారావు ఎన్నుకున్నామని ఉత్సవ కమిటీ కన్వీనర్ మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరి కైలాసం, దళిత సంఘ నాయకులు మాటూరి దుర్గయ్య తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావును ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొంకూరి కైలాసం, ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్, కోదాటి రాజ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా దుర్గయ్య కార్యదర్శిగా మల్లేష్





**జ్యోతి నగర్ మార్చ్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** అన్నపూర్ణ కాలనీ అభివృద్ధి కమిటీ బుచ్చయ్య పల్లి దుర్గయ్య పల్లి అధ్యక్షుడిగా మల్లేపల్లినగేష్ ప్రధాన కార్యదర్శిగా ఉడెం మల్లేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో అభివృద్ధి కమిటీ ముఖ్య సలహాదారుడుగా కాంతల భాస్కర్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా కాంతాల మోహన్ రెడ్డి ని ఏకగ్రీవంగా నియమితులయ్యారు ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ కాలనీ అభివృద్ధి కమిటీ బుచ్చయ్యపల్లి దుర్గయ్య పల్లి సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి అభివృద్ధి కమిటీ సభ్యులు దొండపాటి మల్లారెడ్డి ఉడెం చంద్రయ్య కాంతాల మహిపాల్ రెడ్డి ఉడెం శాంతమ్మ గోసిక శ్రీనివాస్ తోట కుమారస్వామి మేడి తిరుపతి గొట్టే నర్సయ్య ఎన్ రెడ్డి రాజమల్లు గోషిక మల్లేష్ కంపెల్లి సుదర్శన్ దబ్బేట కమలాకర్ గోషిక రవి కవ్వాల నర్సయ్య గోశిక రమేష్ అభివృద్ధి కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు.

## భగవద్గీత సారం మోక్షానికి మార్గం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 24 :** భగవద్గీత సారం మోక్షానికి మార్గమని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు దేవేంద్ర, రామరాజులు అన్నారు. ఆదివారం మండలంలోని వెల్దిలో ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి, జనగామ, చేర్యాల కమిటీల ఆద్వర్యంలో త్రైత సిద్ధాంత శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన 100 అధ్యాత్మిక గ్రంథములను పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్తి పొందాలంటే భగవద్గీతలో భగవంతుడు చెప్పిన ధర్మ యుక్తమైన కర్మయోగం, బ్రహ్మయోగాలు ఆచరరించడంతో సాధ్యమన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు భాస్కర్. శంకర్, యాదగిరి, ఉపేందర్, శ్రీవాత్సవ్. లత. రాజేశ్వరి, సక్కుబాయి. కవిత తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఇఫ్తార్ విందు



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 24 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో పాఠశాల ముస్లిం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం సర్వ మతాల సమ్మేళనం అనీ, ఇక్కడ భిన్న సంస్కృతుల ప్రజలు నివసిస్తున్నారు అనీ, మనం అందరం ఇతర మత విశ్వాసాలను కూడా గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రంజాన్ పండగ అనేది ముస్లిం సమాజానికి గొప్ప పండగ అనీ, ఈ నెలలో ముస్లిం సోదరులు అందరూ 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను ఆచరించడం గొప్ప విషయం అనీ, దీని ద్వారా పేదవారి ఆకలి, దప్పిక బాధలు అందరికీ తెలియాలనేదే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ పండగ ద్వారా పేదవారి కష్ట సుఖాలలో అందరూ పాలు పంచుకోవాలనే ఒక ఆశయంతో జకాత్ ఇవ్వటం అనేది ఒక సంప్రదాయంగా వస్తోంది అన్నారు. ఈ రంజాన్ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాల సారం ఒక్కటే అని చాటి చెప్పేలా ఈ రోజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు గాయత్రి విద్యా నికేతన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, రిజ్వాన్, నాసియా, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులు అందరికీ వర్తింపచేయాలి

- సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్




**జ్యోతి నగర్ మార్చి 24: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రాజ్యాంగం కల్పించిన హక్కులు హక్కుల అందరికీ వర్తింపచేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో గోదావరిఖని హెచ్ఎంఎస్ ఆఫీసులో నిర్వహించిన రైతు సమస్యల అవగాహన సదస్సుకి హాజరై మాట్లాడారు. దేశంలోని ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్న లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అంటే దానికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమేనని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఏజెన్సీ దళిత రైతులకు పుట్టిన భూమిపై హక్కులు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలైనటువంటి బ్యాంకు రుణాలు సబ్సిడీ విత్తనాలు, రైతుబంధు రైతు బీమా మొదలైన పథకాలు అందక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత దళిత రైతులకు భూమిపై హక్కులు కల్పించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర నాయకులు వర్ణ వెంకటరెడ్డి, ఎరుకల రాజన్న,నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మాజీ అధ్యక్షులు దుర్గం నరసయ్య, దళిత లిబరేషన్ ఫ్లాంట్ నాయకులు మార్వాడి సుదర్శన్, సామాజిక ఉద్యమకారులు పోరెడ్డి వెంకటరెడ్డి ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ చైర్మన్ ఏలేశ్వరం వెంకటేష్, సిపిఎం ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజన్న ,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి వెంకన్న , రైతులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లయ్యనాయక్‌ను కలిసిన గిరిజన నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 24 :** గిరిజన కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైనబెల్లయ్యనాయకు మండలంలోని గిరిజన నాయక్ కులు మర్యాద పూర్వకంగా కలిశారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మేకలగట్టు ఎంపీటీసీ బానోతు బిక్షపతినాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో బెల్లయ్యనాయక్ ను కలిసి పుష్పగుచ్చాలు, శాలువాలతో అభినందించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు దరావత్ కిషన్, దిరావత్ గణేష్ నాయక్ తదితరులు ఉన్నారు..

## జక్కంపూడిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేత పొంగులేటి ప్రసాద్ రెడ్డి...



**ఖమ్మం/తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో విషయం తెలుసుకున్న ప్రసాద్ రెడ్డి బిల్లుపాడు గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, దుండేటి వీరా రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దీవెన కృష్ణయ్య, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, ఎర్రి నరసింహారావు, కొమ్మినేని ప్రభాకర్ రావు, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకటనారాయణ, ఐలూరి బాబురెడ్డి, వెమిశెట్టి నాగన్న, భానోతు నరసింహారావు,బేగ్ నాగులు మీరా, తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీలతో అందరికీ లబ్ధి జరుగుతోంది..





**- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**
**- కూసుమంచిలోని మంత్రి శీనన్న క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలు ..**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్) కూసుమంచి:** అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చబోతోందని.. వచ్చే హెూలీ నాటికి పేదలంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లల్లో ఉంటారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం అయన కూసుమంచి లోని మంత్రి పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో గిరిజన మహిళలు, నాయకులతో కలిసి ముందస్తుగా రంగుల పండుగ సంబరాలు జరుపుకున్నారు.

**సతీమణి శ్రీలక్ష్మి తో కలిసి బంజారాలతో ముచ్చట..**

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి.. తన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి వివిధ తండాల నుంచి వచ్చిన బంజారా మహిళలతో ముచ్చటించారు. సంప్రదాయబద్ధంగా జరుపుకునే హెూలీ వేడుకల విశేషాలు వారి మాటల్లోనే తెలుసుకున్నారు. ఆ తర్వాత అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీల అమలు ఆరంభమైందని, అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందని అన్నారు. ప్రాధాన్యం ప్రకారం అందరికీ న్యాయం జరిగేలా మన పొంగులేటి శీనన్న కృషి చేస్తున్నారని అన్నారు. ఈ హెూలీ పండుగను అంతా సంతోషంగా, సంబరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తలపాగా చుట్టి..డోలు వాయించి..





**- లోక్యాతండాలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సందడి..**
**- బంజారాలతో కలిసి హెూలీ.. కేళి**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్) కూసుమంచి:** హెూలీని పురస్కరించుకొని సాయం సంధ్య వేళ పిల్లలు..యువతీ యువకులు..మహిళలు..పెద్దలు ..అంతా ప్రధాన సెంటర్ లో గుమి గూడి ఉండగా..కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అక్కడికి చేరుకొని ..వారిలో ఒ కరిగా మారి మరింత సందడి చేశారు. ఘటన కూసుమంచి మండలం లోక్యా తండాలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. హెూలీ పండుగను పురస్కరించుకుని.. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి పొంగులేటి ప్రసాద్ రెడ్డి లోక్యా తండాకు వెళ్లి.. వారితో మమేకమై.. ఆడి పాడి సందడి చేశారు. గిరిజనులు వారి సంప్రదాయ సేవ్లాల్ పాకిడీ(తల పాగా) చుట్టారు. ఆ తర్వాత డోలు చేత బట్టి వాయించి మరింత ఉత్సాహం నింపారు. కోలాటం ఆడుతూ.. వారి సంప్రదాయ నృత్యంలో అడుగులేస్తూ.. హెూలీ నీ ఆనందాల కేళి చేశారు. ఆ తర్వాత మాజీ ఎంపీపీ వడిత్యా తావూరియా, రాజుల నివాసాలకు వెళ్లి.. పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఏళ్ల నాటి సంప్రదాయాలను కొనసాగిస్తూ.. అందరూ కలిసి ఈ హెూలీని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో భగత్ సింగ్‌కి ఘన నివాళి..

**ఖమ్మం/ తల్లాడ మార్చి 24 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం మల్లారం కొవ్వొత్తుల ప్రదర్శన జరిగిందన్నారు. కుర్నవల్లిలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సభలు జరిగినవి ఈ సందర్భంగా మాజీ డివైఎఫ్ఐ నాయకులు అయినాల రామలింగేశ్వరరావు రైతు సంఘ నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడారు స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుక్కు దేవ్ వీర కిశోరాల ఆశయాలను కొనసాగించాలని భగత్ సింగ్ కోరుకున్నటువంటి ప్రజాస్వామ్యం నేడు ప్రమాదంలో ఉందని అన్నారు. నాడు విదేశీయులపై పోరాటం చేసి సాధించుకున్న స్వాతంత్రం నేడు కొందరు మతోన్మాద శక్తులు కార్పొరేట్ల చేతుల్లో ఉందని ఓట్ల కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతుందని స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలైన సిబిఐ ఈడి
ఐటి సంస్థలను తమ జేబు సంస్థలు గా ఉపయోగించుకుంటుందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి సరైన గుణపాఠం చెప్పటమే భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలూరి రామిరెడ్డి, జనార్ధన్, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఐలూరి వెంకట శేశిరెడ్డి, బొగ్గుల వెంకటరెడ్డి, మాధవరావు, ఐలూరి రామకృష్ణారెడ్డి, ఐలూరి రవీందర్ రెడ్డి, ఎక్కిరాల పాపులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయా పార్టీల నుండి బీజేపీ పార్టీలో చేరిన కార్యకర్తలు

**మద్నూర్ /మార్చ్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలంని చిన్న ఎక్లరా గ్రామానికి చెందిన ఆయా పార్టీల నుండి ప్రజలు అధిక సంఖ్యలో బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు తుకారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జహీరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి పర్చిన బిబి పాటిల్ యొక్క పనులకు ఆకార్షితులై గ్రామ గ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీలో చేరడం జరుగుతుంది. జహీరాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో చేరికలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలో వివిధ పార్టీల నుంచి బిజెపిలోకి వలస బాట పట్టారు. తాజాగా జుక్కల్ నియోజవర్గం మద్నూర్ మండలం, ఎక్లార చిన్న గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షులు తుకారాం,బూతు అద్యక్షులు కె మాధవరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి 100 మంది కార్యకర్తలు జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్ సమక్షంలో హైదరాబాద్ లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ లో చేరారు. వారికీ ఎంపీ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి మాట్లాడుతూ జహీరాబాద్ గడ్డపైన కమలం జెండాను ఎగరవేసి, దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్న నరేంద్ర మోడీకి జహీరాబాద్ పార్లమెంట్ సీటును గిఫ్ట్ గా ఇద్దామని అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం ప్రగతి పథంలో తీసుకువెళ్లామని, కేంద్రం నుంచి వేలకోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి వెనుకబడిన ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. తమ పర్యటనలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమను స్వాగతిస్తూ బృందం పడుతున్నారని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఈసారి జహీరాబాద్ లో ఎంపీగా గెలుస్తున్నానని ధీమా వ్యక్తం చేశారు. యావత్ ప్రపంచం మోడీ వైపు చూస్తుందని, భారతదేశ ఖ్యాతిని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ నలుమూలల చాటారని



అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.